గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడిశాపి	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 292 • హైదరాబాదు 7—11—1963 గురువారం • 4 పేజీలు 7 నయాపైసలు

ఈ నెల 16న తెరష్కోవా. నికోలయేవ్‌ల రాక

హైదరాబాద్, నవం 6:- ఈ వారంలోనే వివాహమాడిన రష్యా రోదసీ యాత్రికుల జంట వాలెంటీనా, తెరిష్కోవా, ఆండ్రియన్ నికొలాయేవ్‌లు, మరో రోదసీ యాత్రికుడు బైకొవ్‌స్కీ దంపతులతో కలిసి ఈ ఈ నెల 16వ తేదీన మద్రాసునుండి విజయవాడకు కాకుండా హైద్రాబాదు వస్తున్నారు. ఈవ్యోమగాములు భారతపర్యటనపై 9వ తేదీన న్యూఢిల్లీకి వస్తారు. రాష్ట్రపతి రాజధానీనగరంలో ఉన్నసమయంలో వారుమధ్యాహ్నం ముఖ్యమంత్రితోను రాష్ట్ర గవర్నర్‌తోను కలిసి విందారగిస్తారు. 16వ తేదీ సాయంత్రం హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ వారు వారికి పౌర సన్మానం ఇరుపుతారు.



భారత వైమానిక శిక్షణవిన్యాసాలలో పాల్గొననున్న బ్రిటిష్ రాయల్ ఏర్ ఫోర్సుకు చెందిన గ్లాస్టర్ జావలిన్ సార్వకాలిక యుద్ధ విమానాలు.

వేతన వ్యత్యాసాలు తొలగించి రు 10 కరవుభృతి పెంచాలి

రాష్ట్రప్రభుత్వానికి ఎన్. జి. ఓల కోర్కెలను స్పష్టపరుస్తూ తంతిద్వారా బహిరంగసభ తీర్మానాల అందిపు

గోలకొండపత్రిక ప్రత్యేక ప్రతినిధి) హైదరాబాద్, నవం 6

రాష్ట్ర ఎన్.జి.ఓ.లు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాల సంయుక్త ఆధ్వర్యమున ఈవేళ సాయంత్రం రాజాప్రతాపగిర్జి కోఠిలో జరిగిన కోర్కెల దినపు బహిరంగ సభలో ప్రతి ఎన్. జి.ఓకు కరువు భత్యంలో 10 రూపాయల హెచ్చింపు, సెక్రెటేరియట్ వాస్ సెక్రెటేరియట్ శాఖ మధ్యల ఎన్.జి.ఓ.ల వేతనాలలో వ్యత్యాసం తొలగింపు, జిల్లాలకు కూడ "కంపెన్సేటరీ అలవెన్సు" అనువర్తింపు, సెలవు బోనస్ పద్ధతి ఏర్పాటు, నాల్గవ తరగతి ఉద్యోగులచే వెట్టిచాకిరి రద్దు అంశాలుగల ప్రధాన తీర్మానాలు తంతి ద్వారా రాష్ట్రప్రభుత్వానికి అందజేయబడ్డాయి.

ప్రభుత్వ ప్రెస్ వర్కర్స్ యూనియన్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియనులు కూడ నగరములో ఊరేగింపులు తీసి "డిమాండ్స్ డే" సభలో పాల్గొన్నాయి. సభకు ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ ల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములు అధ్యక్షతవహించారు. సభారంభమున సభికులందరు జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞను తీసికొన్నారు. శ్రీ ఎ. శ్రీరాములు గత ప్రతిజ్ఞను తాను తొలుత తీసికొని యితరులచే చేయించారు. శ్రీ రాజగోపాల్ స్వాగతం తెలిపారు.

హిందీ మజ్దూర్ సంఘము తరఫున ఎన్. జి. ఓ. ల డిమాండ్లను సమర్థిస్తూ శ్రీ బి. ఎస్. మహాదేవ్‌సింగ్ ప్రభుత్వము వేతనాన్ని జీవన ప్రమాణంతో సమన్వయము చేస్తూ సర్వతా అమోదింపబడ్డ ఆర్థిక సూత్రాన్ని అమలు చేయకపోయిన పోషిలిష్టు సమాజస్థాపన దూరమైపోగలదని హెచ్చరించారు. లేకున్న ధర దుకాణాలు ఎల్లచోట్ల స్థాపింపవలసిన నైతికబాధ్యత ప్రభుత్వముపై ఉన్నదని వక్కాణించారు.

శాసన మండలి సభ్యులు బారిష్టరు శ్రీ అశావూరు రహమాన్ ప్రభుత్వోద్యోగులందరిని ముఖ్యంగా 3 తరగతులుగా విభజించి వేతనాలు ఏర్పాటు చేస్తే ఉచితముగా ఉండగలదని భావించారు. సగటుపైన, సగటు, సగటు కన్న తక్కువమేధావంతులని కలవారిని వర్గీకరించి అతడన్నా, అతనికన్నా వారు రాజకీయాలకు పాల్పడుచు సక్రమముగ ఉండగలదని వ్యాఖ్యానించారు. దేశంలో అసమానాహారోత్పత్తిపట్ల ప్రతిపాదన చేర్చతీసుకోవాలని ఉద్బోధించారు. ప్రస్తుతము ప్రతి కుటుంబములో ఆదాయమందు మూడింట రెండువంతులు ఆహారముకింద ఖర్చవుతున్నదని యితర దేశాలనుండి ఆహారము దిగుమతి చేసుకోకుండా ఆ ఖర్చు మనదేశములోనే అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించగలిగే పరిస్థితి అంతకంటే లాభం చేకూరగలదని సూచించారు.

శ్రీ రాజబహదూర్ గౌడ్ ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నియమావళిని రాష్ట్రప్రభుత్వం తయారుచేసిదిశాని. రాజ్యాంగ రీత్యా సిద్ధింపబడిన సామాన్య పౌర హక్కులు లభింపకపోవుటే, ఆ నియమావళి పౌరసత్వములో అసమానత్వముగా పరిణమిల్లుచున్నదని విమర్శించారు. బొంబాయిలో జీవన సూచికపై 20 పాయింట్లు జీవన ప్రమాణము హెచ్చినట్లుగా ప్రభుత్వము గుర్తించి ఉద్యోగులు కార్మికుల వేతనాలు హెచ్చింపుగా ఆంధ్రప్రదేశ్‌లో పాత వేతనాలే అమలులో ఉండుట విచారకరమని ఆయన అన్నారు. వినియోగదారుల సహకార స్టోరులలో బజారు రేట్లలోనే వస్తువు దొరకుచున్నందున ఉద్యోగులకు ప్రత్యేక లాభము చేకూరుటలేదని శ్రీ గౌడ్ విమర్శించారు. పొడ్యూసర్-కన్స్యూమర్‌లమధ్య ఉస్మాన్‌గంజ్ అనే పెనుభూతంవల్ల ప్రజానీకానికి ఎక్కువ నష్టము కలుగుచున్నదని ఆయన పేర్కొన్నారు. పన్నులద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ధనము లభించుచున్నను వేతనాలు పెరుగుటలేదని, రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ విధానాలో తీవ్రమైన మార్పు అవసరమని ఆయన అన్నారు. ఉద్యోగులచే వెట్టిచాకిరిని చేయించుకోడం సమాజానికే సిగ్గుచేటు అనినిశితంగా విమర్శిస్తూ అట్టి దురాచారాన్ని నివారించుటకు ఎ. పి. టి.యు. సి. ఎట్టి కర్యలైనా తీసికొనగలదని హెచ్చరించారు. ఇంటి వద్ద గృహ నిర్వహణ కొరకు, పాలు వితుకుటకొరకు నాల్గవ తరగతి ఉద్యోగులను వినియోగించుటకు సంబంధించిన చిత్రాలను శ్రీ రాజబహదూర్ గౌడ్ ప్రేక్షకులకు చూపారు. ప్రభుత్వ పాలనాలో పాలనశ్రీ గౌడ్ చిమర్శిస్తూ పే కమిటి సిఫారసులలో లోపాలవలనే "ఆవామలిస్ కమిటి" యేర్పాటు చేయవలసి వచ్చినదనియూ, తొలిలో ఎన్. జి. ఓలు అశ్యంతరం చెప్పినపుడు రాష్ట్రప్రభుత్వం పెడచెవిని పెట్టినా పిమ్మట తమ తప్పిదమును సరిచేసుకొన్నదనినివరించారు. సెక్రెటేరియట్ నాన్ సెక్రెటేరియట్ ఉద్యోగుల వేతనాలలో వ్యత్యాసమును వెంటనే తొలగింపవలసిన అవశ్యకతఉన్నదని వ్యక్తంచేశారు. సెక్రటేరియట్‌కు కావలసినది పనిలో నైపుణ్యం గాని డిగ్రీలతో సంబంధము లేదని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ప్రజాపార్టీ ప్రతినిధి శ్రీ భవానీ ప్రసాద్ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. యోగీంద్ర తమ ప్రసంగాలలో పరిపాలనా సమర్థతకు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మిక్కిలి అభివృద్ధి చెందాలన్నారు.

(చివర పేజీ చూడుడు)

ఉన్నత విద్యాభివృద్ధి

రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ ఇచ్చే గ్రాంట్ల గూర్చి సూచన

అన్నామలైనగరు, నవం 6

ఉన్నత విద్యా సక్రమంగా అభివృద్ధి చెందడానికై రాష్ట్రాలు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఇచ్చే గ్రాంటులు శాశ్వత ప్రాతిపదికపై ఉండాలని ఈ నెల రెండు, మూడు తేదీలలో జరిగిన దక్షిణ భారత విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశం అభిప్రాయపడింది.

యూనివర్సిటీ గ్రాంట్ల కమిషన్ మరియు రాష్ట్రాలు ఇప్పటి వరకు గ్రాంటు ఇస్తుండటాన్ని ప్రశంసిస్తూ ఈ వైస్ ఛాన్సలర్లు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సమన్వయ ప్రాతిపదికపై గ్రాంట్లు ఇస్తుండాలని ఒక తీర్మానం ద్వారా కోరారు. అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ సి. పి. రామస్వామి అయ్యరు ఈ సమావేశాల ఏర్పాటు చేశారు. దీనికి ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు మినహా మద్రాసు ఆంధ్ర, మైసూరు శేషయ్యర్ మైసూరు కేరళ కర్నాటక విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు హాజరయినారు.

కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రాంగము గూడా ఈ నెల రెండవ వారములో ఢిల్లీలో రాష్ట్రాల విద్యా మంత్రులు మరియు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

మహారాష్ట్రలో కలరాకు 59 మంది మృతి

బొంబాయి. నవం 6

మహారాష్ట్రలో అక్టోబరు 27నుండి గత పది దినాల్లో సుమారు 202 మంది కలరాసోకి 59 మంది చనిపోయినట్లు తెలుస్తున్నది. ఈ వ్యాధి ముఖ్యంగా నాసిక్, థాణా జిల్లాల్లోనే ఉన్నది.

విమానం కూలి నలుగురిమృతి

జాటాక్, నవంబరు 6

ఒక జావలిన్ ఫైటర్ విమానము ఇంటికప్పుల ఛేదించుకుంటూ కూలిపడిమంటలతో పేలిపోవడంవల్ల నల్గురు గ్రామస్తులు చనిపోయినారు.

ఈ విమాన చోదకుడు మాత్రం సురక్షితంగా పారాచూట్ ద్వారా దిగాడు.

సైఫాబాద్ కాలేజి

విద్యార్థుల నిరసన సమ్మె

కండకరుతో సంఘర్షణ సంఘటనలో ఇద్దరు విద్యార్థుల్ని పోలీసులు నిర్బంధించి నందుకు

హైదరాబాద్, నవం 6

నిన్నటి ఆర్. టి. సి. బస్సు కండక్టర్లు, డ్రయివర్లు సమ్మెకు తలపెడితే, నిన్నటి సంఘటనే ఆధారంగా ఈ వేళ సైఫాబాద్ సైన్స్ కాలేజి విద్యార్థులు సమ్మెచేసి నిన్న ఇద్దరు విద్యార్థుల అరెస్టుపట్ల నిరసనగా పెద్ద ఊరేగింపు తీశారు.

నిన్న మదీనా బిల్డింగ్స్‌వద్ద కండక్టరుకూ ప్రయాణీకునికి మధ్య జరిగిన సంఘర్షణలో సైఫాబాద్ సైన్స్ కళాశాల విద్యార్థులుకూడా సంబంధించి ఉన్నట్లు తెలుస్తున్నది. ఆ కారణంవల్ల నిన్న పోలీసులు అరెస్టుచేసిన నల్గురిలో ఇద్దరు ఆ కాలేజీ విద్యార్థులున్నారు. నిన్నటి ఘర్షణలో గుప్త అనే సైఫాబాద్ కళాశాల విద్యార్థి గాయపడ్డాడు. నిన్నటి ఘర్షణలో కండక్టరు విద్యార్థిని పంచింగ్ మిషన్‌తో కొట్టి గాయపరిచినట్లు కూడా విద్యార్థి వర్గాలారోపిస్తున్నాయి. సంఘర్షణజరిగి ఆర్.టి.సి. వారైనా పోలీసుకు నివేదించవచ్చునే కాని పరిస్థితిని తామే నిర్ణయాలు తీసుకొని సమ్మెకు దిగడం సముచితంకాదని కూడా కొన్ని వర్గాలు అభిప్రాయం వెల్లడించాయి.

ఈవేళ సైఫాబాద్ కళాశాలవిద్యార్థులు తరగతులు మానివేసి 400 మంది దాకా కూడి ఊరేగింపు తీశారు. "ఆర్.టి.సి. ముర్దాబాద్", "గుప్తాకా బదలా లేంగే" అంటూ వారు నినాదాలు చేశారు. ఈ వూరేగింపు నిజాం కళాశాలకు చేరుకుంది. అక్కడి మైదానంలో విద్యార్థులు సభజరిపి అనంతరం వెళ్ళిపోయారు. ఉద్రేకంతో విద్యార్థులు నిటీ డిపోమీద దాడిచేస్తారనే ఊహతో ఆర్. టి. సి. నిటీ డిపోవద్ద నేడు భారీయెత్తున సాయుధ పోలీసు కాపలా ఏర్పాటు చేయబడింది.

బస్సు సమ్మెపట్ల నిరసన

బస్సు సిబ్బంది సమ్మెను నిరసిస్తూ నిన్న శ్రీ బి. రాందేవ్ (ఎం.ఎల్.ఏ) అధ్యక్షతన హైకోర్టు ప్రాంతంలో ఒక బహిరంగ సభ జరిగింది. డా॥మేల్కోటే పండిత నరేంద్రదత్, శ్రీ చగన్‌లాల్ విజయవర్గీయ, శ్రీ జైపాల్ రెడ్డి ప్రసంగించారు.

నిన్నటి సంఘటన చార్మినార్ నుండి చార్మినార్ చౌరాస్తా వరకూ నడిచే నం. 1 రూటులోని ఎపిజడ్ 1899 నంబరు బస్సు ప్రయాణములో జరిగింది.

"బాధిత విద్యార్థి" అను పేరుతో నిన్నటి సంఘటన ఆధారంగా ఒక లేఖ ఈ దిగువ విధంగా మా కార్యాలయానికి చేరింది:

"సైఫాబాద్ కాలేజి (అను సహోరా ఎడారి)కి వెళ్లాలంటే ఉదయం 9గంటల తర్వాత రద్దీ ఎక్కువై అప్పుడే ఉద్యోగస్థులు అప్పుడే విద్యార్థులు బస్సులకు క్యూలు నిలుస్తారు. ఆసుపత్రికివెళ్ళే రోగులుకూడా ఒక్కోసారి ఉంటారు. వూపిరి పీల్చలేనటువంటి రద్దీ వుండే మాట నిజమే! అలాంటప్పుడు ఆర్.టి.సి తన విధి చెరవేర్చలేదా? బలవంతాన సమయము మించి విద్యార్థులెక్కితే డ్రైవరు కండక్టర్ వంతంతో "పరిమంగే నిలబడవలసిన ప్రయాణీకులని" పోలీస్ స్టేషన్‌కి తీసికువెళ్లారు. పోలీస్ వారు విద్యార్థులను అపివేస్తే బస్సులో నున్న మిగతా విద్యార్థులు బస్సుబెల్లు త్రాడుత్రెంచుతారు. ఈగోల అల్లరుల మధ్య కాలయాపనకాగా లెక్చరర్లు రానివ్వరు. ఇలా విద్యార్థులు ఇక్కట్లు పడుతూనే ఉంటున్నారు. కాని రద్దీకి సరిపడినన్ని బస్సులు వేయడానికి అధికారులు ప్రయత్నిస్తేబాగుంటుంది. పాలిటెక్నిక్ విద్యార్థులైతే పదిదాటితే గేటుబంధై ఇంటి ముఖమే పట్టాల్సి వస్తుంది."

కమ్యూనిస్టు ఎం.పి. అరెస్టు

కలకత్తా, నవం 6

పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నీరేన్ ఘోష్‌ను భారత రక్షణ నిబంధనల క్రింద నేటి ఉదయం అరెస్టు చేశారు. కమ్యూనిస్టుముఖ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఉపన్యసించిన ఇటీవలి కలకత్తా కమ్యూనిస్టు ర్యాలీని ఏర్పాటు చేసిన వారిలో శ్రీ ఘోష్ ఒకరు.

కాసియాలోని పరి నిర్వాణ స్తూపం

పునర్నిర్మాణానికి సన్నాహాలు

న్యూఢిల్లీ, నవం 6

ఉత్తరప్రదేశ్‌లో దేవరియా జిల్లాలో కాసియావద్దగల పరినిర్వాణ స్తూపము అత్యంతాధునిక నిర్మాణము. 1910లో అక్కడ త్రవ్వకాలు సాగించి, మూలస్థూపం నిర్మించినదావులోనే 1927 లో ఈ స్తూపాన్ని తిరిగి నిర్మించారు.

బర్మా వాస్తవ్యులు శ్రీ యుపోక్యూ ఈ స్తూపనిర్మాణానికి పూర్తిగా ఆర్థికసహాయం చేశారు. ఇందునిమిత్తము ఆయన మొత్తం రూ 29 వేలు విరాళంగా యిచ్చారు.

అయితే, తమధ్య అతివృష్టివల్ల ఆ స్తూపం 1963 అక్టోబరు 4 వ తేదీన కూలిపోయింది.

గౌతమబుద్ధుడు "నిర్వాణం"చెందిన పవిత్రస్థలంలో నిర్మించిన ఈ స్థూపం నేలకూలినందుకు దేశ, విదేశాలలోని బౌద్ధమతస్థులు ఆందోళన చెందారు.

అయితే, భారతపురావస్తుశాఖవారుమే రంగంలోకిదిగి, అదేచోట ఈ స్తూపాన్ని తిరిగి నిర్మించేందుకు తురుకుగా సన్నాహాలు సాగిస్తోంది.

నిజామాబాద్ మున్సిపల్ అధ్యక్షునిపై మళ్లీ అవిశ్వాస తీర్మానం

సభ్యత్వంరద్దయిన ఆర్గురుపోనుమిగిలిన 15గురిచే కలెక్టరుకు నోటీసు సమర్పణ

(మా ఖిలేఖరి)

నిజామాబాద్, నవం 6

నిజామాబాద్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీ కె. వి. గంగాధర్‌పై ఈవేళ 15 మంది కౌన్సిలర్ల సంతకాలతో మళ్ళీ అవిశ్వాస తీర్మానానికి నోటీసు జిల్లా కలెక్టరుకు అందజేయబడింది.

ఆర్గురు కౌన్సిలర్ల సభ్యత్వాన్ని కలెక్టరు రద్దుచేసినందున మునుపు 21 మంది సంతకాలతో ఇవ్వబడిన అవిశ్వాస తీర్మానం నోటీసు చెల్లబోదని నిన్న కలెక్టర్ తిర్పునిచ్చారు. (వార్త 3వ పేజీలో) ఆర్గురు కౌన్సిలర్ల సభ్యత్వం తొలగినందున మొత్తం 34 మంది సభ్యులుగల నిజామాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులసంఖ్య 28కి తగ్గింది. దాని ప్రకారం మెజార్టీ సంఖ్యతో అనగా 15 మంది సంతకాలతో ఈవేళ మళ్ళీ అవిశ్వాసతీర్మానానికి నోటీసును శ్రీ కె. జనార్దనరెడ్డి శ్రీ ఎస్.ఎన్. రెడ్డి కలెక్టరుకుఅందజేశారు. మునుపు అందజేసిన నోటీసుపై 21 మంది సంతకంచేశారు. ఆర్గురి సభ్యత్వము రద్దయినందున మిగిలిన 15మంది నేడు అందజేసిన నోటీసుమీద సంతకాలు చేశారు.

రాయబారి బోల్జ్ అమెరికా ప్రయాణం

న్యూఢిల్లీ నవం 6

అమెరికా రాయబారి చెస్టర్ బోల్జు ఈవేళ భారతవిదేశాంగ కార్యాలయములో కామన్‌వెల్తు కార్యదర్శి శ్రీ వై. డి. గుంటేవియాను కలిశాడు. బోల్జు త్వరలో అమెరికాకు ప్రయాణము కానున్నందున అందుకు సంబంధించిన విషయాలు చర్చించినట్లు తెలుస్తున్నది.

బోల్జు నవంబరు 10 న బైలుదేరి అమెరికా వెళ్తాడు. అక్కడాయన రెండు వారాలుంటాడు.

యునానీ వైద్యాన్ని గ్రామాల్లో విస్తరించ వలసిన అవకాశాలు

రాష్ట్రగవర్నరు శ్రీ శ్రీనగేశ్ సూచన

హైదరాబాద్, నవం 6

యునానీ, ఆయుర్వేద వైద్యులు ఇటీవలగా వైద్యరంగంలో సాధించబడుతున్న అభివృద్ధిని పరిశోధనలను గ్రహిస్తూ వాటిని పూర్తిగా వినియోగించుకోవాల్సిందిగా గవర్నరు జనరలు ఎస్, ఎం. శ్రీనగేశ్ నేడు కోరాడు.

నేడు గవర్నరు నిజామియా యునానీ జనరల్ ఆసుపత్రిలోయునానీ హకీముల మూడురివాలగోష్ఠికి ప్రారంభోత్సవం జరిపారు. ఢిల్లీనుండర్దుదవాఖానాకుచెందిన హకీం అబ్దుల్ హమీద్ అధ్యక్షతన వహించారు. దేశం నలుమూలలనుండి 40 మంది హకీములు ఈ గోష్ఠికి ప్రతినిధులుగా హాజరవుతున్నారు.

భారతదేశంలో ఆయుర్వేద యునానీ వైద్యవిధానాలు అనాదిగా అమలులో ఉన్నాయనీ అనేక ఇబ్బందుల కవి గురి అయినప్పటికీ చౌకగా చికిత్సను అందజేయడములో విజయవంతమౌతున్నాయనీ గవర్నర్ జనరల్ శ్రీ శ్రీనగేశ్ తమప్రసంగంలో పేర్కొన్నారు. గ్రామాలలో యునానీ వైద్యమంటే ప్రజలు అభిమానిస్తారనీ ఈ యునానీ విధానాన్ని గ్రామాలలో ఎక్కువ వ్యాప్తికి తేవడం సమంజసమనీ గవర్నర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రిందటేడు 28 లక్షల మంది రోగులు యునానీ విధానద్వారా చికిత్సపొందినట్లాయన వివరించారు.

హకీం అబ్దుల్ హమీద్ తన అధ్యక్షోపన్యాసంలో స్వాతంత్ర్యానంతరం కూడా ఆయుర్వేద యునానీ విధానాలకు ప్రభుత్వంనుండితగు ప్రోత్సాహం

ప్రేలుడు ప్రమాదంలో 5 గురి మృతి

మిలాన్, (ఇటలీ), నవం 6

లాంబార్డీలో మియలెన్నాకు సమీపానగల బొగ్గుగనిలో ప్రేలుడు సమాదం సంభవించి 5 గురు నేడు చనిపోయారు. ఒక పైప్‌లైను నిర్మాణమౌతున్నస్థలంలో ఈ ప్రేలుడు సంభవించింది.

బర్మాప్రధాని నీవిన్ హత్యకుప్రయత్నం

బాంకాక్, నవం 6

బర్మాప్రధాని జనరల్ నీవిన్‌పై అక్టోబరు 26న ఒక హత్యాప్రయత్నం జరిగినట్లుధ్రువపడనివార్తలద్వారా తెలుస్తున్నది.

థాయిలాండ్ సరిహద్దు సమీపానగల పొహాడాఅనుచోట జనరల్ నీవిన్‌పై కాల్పులు జరిగాయనీ ఆయన కుడి చేతికి గాయంతగిలిందనీ కూడా తెలుస్తున్నది.

జనరల్ నీవిన్‌పై హత్యా ప్రయత్నానికి పూనుకున్నారు. ఆర్గురున్నారట. వారిలో ఇరువురు చంపివేయబడ్డారనీ మిగిలిన వారు పట్టుబడ్డారనీ కూడా తెలియవస్తున్నది.

సనత్‌నగర్ గేటువద్ద గుడిసెల వారిబేదఖలీ

హైదరాబాద్, నవం 6

సనత్‌నగర్ గేటు సమీపాన గుడిసెల్లోను, చిన్న ఇండ్లలోను నివసిస్తున్న 3 వేల మందిని ఈవేళ కోర్టు ఉత్తర్వులపై అ ప్రదేశం నుండి వెళ్ళగొట్టారు.

గుంటూరు మున్సిపల్ ఎన్నికలు

ప్రశాంతంగా పోలింగ్ పూర్తి

గుంటూరు, నవం 6

గుంటూరు మున్సిపల్ కౌన్సిల్‌కు నేడు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

వసుధైక్య యుద్ధం ప్రారంభమైంది

లక్ష్యసాధనకు ప్రతిదేశమూ సార్వభౌమత్వాధిపత్యంలోకొంత త్యాగంచేయాలనిడా॥రాధాకృష్ణ

భాట్మండు, నవం 6

వసుధైక్యసాధనకు, ప్రపంచంలో వ్యత్యాసాలు అక్రమాల నిర్మూలనకుగాను ప్రతిదేశమూ తన సార్వభౌమాధిపత్యంలో కొంత త్యాగం చేయాల్సిఉంటుందని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఉద్ఘాటించారు. పాతకాలపు జాతీయతత్వం ఈనాడు సాగిరాదనీ ఉజ్జ్వలభవిష్యత్తుకై దాన్ని మార్చాలనీ ఆయనకోరారు.

వసుధైక్యయుగం ప్రారంభమైనట్లు కూడా డా॥ రాధాకృష్ణ వక్కాణించారు. అణ్వస్త్ర పరీక్షాలు ప్రపంచ రాజ్యాలకు మధ్య తప్పనిసరిగా సహకారాన్ని తెచ్చిపెట్టాయనీ ఆయన ప్రస్తావించారు. తోడనే తరువాత అమెరికా రష్యాలు సహకరించుకోడానికి అంగీకరిస్తాయని ఎవ్వరూ అనుకోలేదు. ఈ శతాబ్దంలోనే ముమ్మారు కలహించుకొని యుద్ధానికి దిగిన రాజ్యాలే ఈనాడు సహకరించుకుంటూన్నాయని డా॥ రాధాకృష్ణ వక్కాణించారు

వసుధైక్య సాధనకు వర్ణ వివక్షత, మత వివక్షతలవంటిఅక్రమాలు తొలగిపోవాలనీఇందునిమిత్తం ప్రతిరాజ్యమూ తనసార్వభౌమాధిపత్యాన్ని కొంతైనా త్యాగం చేయాలనీ డా॥ రాధాకృష్ణ ఉద్ఘాటించారు.

ఆసియా వ్యవహారాల నేపాల్ మండలి సమావేశంలో ఈ సాయంత్రము డా॥ రాధాకృష్ణ ప్రసంగించారు. వసుధైక్యసాధనకు మూడు సరతులు పూర్తి కావాలి. ప్రైవేటు సేనా విభజనల్ని రద్దుచేయాలి; అక్రమాలు తొలగించాలి; ప్రతివారిలోనూ సామూహిక ప్రయోజన పరత్వానికి చెందిన సంతృప్తివైఖరి ఉద్భుద్ధం కావాలిఅని కూడా డా॥ రాధాకృష్ణసూచించారు. ప్రపంచంలో అక్రమాలు వ్యత్యాసాలు తొలగించకపోతే విప్లవాలు తప్పవని ఆయన హెచ్చరించారు. సైన్స్ ద్వారా సాధించబడిన భౌతిక ఐక్యతావాన్ని హార్దికంగా కూడా సాధించాలనిడాక్టర్ రాధాకృష్ణఉద్బోధించారు. లభించడంలేదని విమర్శించారు. జాతి ఆరోగ్య స్థాయి పెంపొందడానికి ఈ దేశీయ వైద్య విధానాల పాత్రి కూడాగుర్తుతరమైనదని ఆయనపేర్కొన్నారు.

డా॥ జి. ఎస్. మేల్కోటే (ఎం.పి.) యునానీ వైద్యవిధానం ప్రాముఖ్యం ఏమీ తగ్గిపోలేదన్నారు. హకీం పరాంకుశచాప్ స్వాగతోపన్యాసమిచ్చారు. అల్లోపతి మందులకు వర్తించవలసిన డ్రగ్స్‌చట్టం యునానీ మందులకు కూడా వర్తింపజేస్తున్నందుకాయన విచారం వ్యక్తపరిచారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడు పోఖారాలోయను సందర్శించినవారు ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో భారత నిధులద్వారా నిర్వహించబడిన సంస్కృత పఠకం క్రింద నిర్మాణమైన బహుళార్థసాధక పాఠశాలను నేపాల్ సహకార మండలి ఆసుపత్రిని కూడా ఆయన సందర్శించారు.

హిమాలయాల్లోని ధవళగిరి. అన్నపూర్ణా శిఖరాలకెదురుగాఉన్న సరోవరాల తీరంలో ఉన్న వేపని రాజ్ విడిదిలో మధ్యాహ్నం ఆయన విశ్రాంతి గడిపారు. ఈ సాయంత్రం ఖాట్మండులో రాష్ట్రపతి గౌరవార్థం భారత రాయబార కార్యాలయంవారు విందు చేశారు. రాత్రి రాయల్ అతిథి భవనంలో విందు అనంతరం ప్రస్తుతం నేపాల్‌లో ఉన్న మ్యాథిల్లి నర్తక బృందంవారు ప్రదర్శించిన "కృష్ణలీల" నృత్య నాటకాన్ని నేపాల్ రాజదంపతులతో కలిసి డా॥ రాధాకృష్ణ తిలకించారు.

దియం సోదరులు ఆత్మహత్య చేసుకున్నారు

జనరల్ డోంగ్ వాన్‌మిన్ వెల్లడి

సైగాన్, నవంబర్ 6

దక్షిణ వియత్నామ్ సైనికవిప్లవ సమితిలైట్ మెజర్ జనరల్ డోంగ్‌వాన్‌మిన్ నేడు పత్రికాప్రతినిధులకు దక్షిణ వియత్నామ్ మాజీ అధ్యక్షుడు మరియు ఆతని సోదరుడు ప్రమాదవశాత్తు ఆత్మహత్యకు పాల్పడినారని వెల్లడిచేశారు.

వారిద్దరిని సైనిక ప్రధానకార్యాలయానికి తీసుకోవస్తుండగా సైనిక శకటంలోని క్యాప్టెన్ నుండి వారు పిస్తోలును లాగుకొని ఆత్మహత్య సుచేకున్నారట.

మొత్తం 30 వార్డుల్లోనూ 88మంది అర్థిథులు పోటీచేశారు. ఒకటి రెండు వార్డుల్లో మినహాయిస్తే అన్ని చోట్లా పోటీ తీవ్రంగాసాగింది.15 వార్డుల్లో ముఖాముఖి పోటీ, 9 వార్డు ముక్కోణపుపోటీలు జరిగాయి.

నేటి మున్సిపల్ ఎన్నికల్లో [illegible] ఫులకన్నమహిళలే అధిక సంఖ్య వచ్చి ఓటు వేశారు. మొత్తంమీద 70 శాతం ఓట్లుపోలైనట్లు భావించబడుతున్నది.

ఓట్ల లెక్కింపు రేపుమొదలవుతుంది.

దీపావళి వచ్చింది

వస్త్రముల శుభ్రత చేయుటలో

రెండు విధములైన వెలుగు చూడవచ్చును.

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

(A. A)

భౌతిక రసాయన శాస్త్రాల్లో నోబెల్ బహుమానాలు

స్టాక్‌హోం, నవం 6

ఈ సంవత్సరం భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమానం అమెరికాకు చెందిన ప్రొఫెసర్ యూ ఎస్ పి. విగ్నర్ కు సగం మొత్తం కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మేరియా ఎవ్ రెయిమా గోపర్ట్, హెడల్బర్గ్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసరు హాన్స్ జి. డెన్సెన్ కు కలిసి సగం మొత్తం లభించింది.

రసాయన శాస్త్రంలో ఈ యేడాది నోబెల్ బహుమానం పశ్చిమ జర్మనీకి చెందిన ప్రొఫెసరు కార్లు టీగ్లరుకు, ఇటలీకి చెందిన గాలియో నాటాలకు ఇవ్వబడింది.

రోంకు మదాం దిన్నూ పిల్లల రాక

రోం, నవంబరు 6

చనిపోయిన దక్షిణ వియత్‌నాం అధ్యక్షుని సోదరి మదాంతో దిన్‌నూ సంతాపం ముగ్గురు చిన్న పిల్లలూ నిన్న సైగాన్‌నుండి రోం చేరారు. మదాం దిన్నూ భర్తకూడా ఇటీవలివిప్లవంలో చనిపోయిన విషయం పాఠకులెరిగినదే.

షామీరుపేట రేంజిలో తుపాకీ కాల్పుల అభ్యాసం

హైదరాబాదు, నవం 6

భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు షెడ్యూల్ జిల్లాకా షామీర్‌పేట రేంజీలలో 1968 నవంబరు 13,14,15, వ తేదీలలో ఉదయం 8-30 గంటల నుంచి సాయంత్రం 4 గం. ల వరకు తుపాకీ కాల్పులు అభ్యాసం చేస్తుంది.

కాల్పుల అభ్యాసం జరిగే సమయములో పశువులు కానీ, మనుష్యులు కానీ ప్రమాదప్రాంతంలో వుండ కూడదు. లేదా ప్రవేశించరాదు. రేంజీలలో సైనిక వర్గాల వారు ఉపయోగించిన వస్తువులను.

వేటినీ ఎవ్వరూ ముట్టకూడదు. పేలని తూటాలు కన్పించినట్లయితే ఎవ్వరూవాటిని తాకకూడదు. అంతే గాక వాటి వద్దకు కూడా వెళ్ళరాదు. ఇలాంటి తూటాలు కన్పించినట్లయితే తక్షణమే ఈ సంగతి గ్రామాధికారులకు తెలియజేయాలి. అప్పుడువారా విషయాన్ని పోలీసు స్టేషనుకు నివేదిస్తారు. పేలని తూటాలు చాలా ప్రమాదకరమైనవి. వాటిని ఏమాత్రం కదిపినా ప్రాణహాని సంభవించవచ్చు.

పరిహద్దు రేఖపై దిగువ గ్రామాలు వుంటాయి:-

ఉప్పరపల్లి, లొమ్మిసపేట, పొన్నాల్, కేశవాపూరు, అంకిరెడ్డిపల్లి, గండిసరసంపల్లి. అద్దనపల్లి, యాద్గారుపల్లి, షామీరుపేట, పోర్ మామిడి, ఉడెమర్రి, వలుమ్యారుపల్లి, బందకడు పల్లి, తూముకుంట, రామలింగంపల్లి, కిషోరుగుట్ట, కీసర, ధర్మారం, తిమ్మాయిపల్లి, అంతాయిపల్లి, గోమసిపేట.

శిశు సంక్షేమ కార్యక్రమాలు

న్యూఢిల్లీ, నవం 6

కేంద్రసాంఘిక సంక్షేమ మండలి ఇక్కడ ప్రారంభమైన సమావేశంలో తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలములో మండలిలాలుకు శిశుసంక్షేమ కార్యక్రమాన్ని తీవ్రతరంచెయ్యాలని నిర్ణయించింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మండలి అధ్యక్షురాలు శ్రీమతి అచ్చమ్మ జాన్‌మత్తయ్ తమ అధ్యక్షోపన్యాసంలో అనాథలు, అనాథశాలలకొరకు ఏర్పాటైన శరణాలయాలు, సంస్థలలో ప్రేమాభినాలు, భద్రత కొరవ అయ్యాయనీ వారి పురోభివృద్ధికి ఇవి అత్యవసరమనీ పేర్కొన్నారు.

పిల్లలను పెంపకం ఇచ్చే కార్యక్రమము క్రింద ఢిల్లీలో ప్రయోగాత్మక ప్రాతిపదికపై ఒక పథకం ప్రారంభించాలనీ, తద్వారా ఆ కార్యక్రమము క్రింద కృషి ప్రారంభం కావాలనీ ఈ మండలి సిఫార్సుచేసింది. ఈ పథకము క్రింద బిడ్డలను పెంపకము తీసుకొనే తలిదండ్రుల అజమాయిషీలో అనాథ బాలలను గృహ వాతావరణములో ప్రేమాభిమానాలతో పెంచి పెద్ద వాళ్ళనుచెయ్యడానికిఉద్దేశించబడింది.

బాలల గ్రామాలు

తత్ఫలితం పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రతి రాష్ట్రంలో మూడు బాలల గ్రామాలు ఏర్పాటు చెయ్యాలని మండలి సిఫార్సు చేసింది. ఇంతవరకూ ఇలాంటి గ్రామాలు అనాథ బాలల సంరక్షణాలయాలు నిర్వహిస్తున్న కొన్ని ఉత్తమ సాంఘిక సేవా సంస్థలద్వారా ఈ పథకం కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి ప్రత్యక్ష అజమాయిషీక్రింద నిర్వహించబడుతుంది.

ఈ కార్యక్రమనిర్వహణనిమిత్తంవిడి విడిగాగృహాలునిర్మించడానికిబాలినంత భూవసతి ఉండి, భవన నిర్మాణానికి అయ్యే ఖర్చులో 50 శాతం భరించడానికి సిద్ధమవుతున్న సంస్థలకు ఇందు నిమిత్తం ఎన్నికచేస్తారు.

శోభకృత్ నామ సం॥ కార్తిక బ॥ సప్తమి రా12-19 పుష్యమి రా2-48 ఉ వ 10-58 మొ: 12-33 వరకు (శాలివాహన శకము: 10-8-1886) 7-11-1968 గురు వారము

> "అచటఁ బ్రతి హారు లాఁగిన నచలిత శమ వృత్తి నుం డె నవ్వేత్ర ధరుల్ ప్రచలిత మతులై యాతెఱఁ గుచితం బుగఁ బెప్పనృపతియుఁ బురోహితునిన్."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

7 నవంబరు 1968

గురు వారము

రాష్ట్రపతి నేపాల్ పర్యటన

—(o)—

భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి నాలుగు రోజుల నేపాల్ పర్యటన యీ రోజుతో పూర్తి కాగలదు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ యీ దశలో నేపాలుకు సుహృద్భావ పర్యటన కొరకు వెళ్ళడము సముచితముగా నున్నదని చెప్పవచ్చును. సుహృద్భావ పర్యటన ప్రారంభ దినమునాడు భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారికి నేపాల్ రాజధాని ఖట్మాండులో రాజు లాంఛనాలతో రాజు మహేంద్ర స్వాగతమును ఇచ్చినారు. నేపాల్ రాజధాని ఖట్మాండులోని ప్రజలచే మన రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణకు ఉత్సాహపూరితముగా స్వాగతము యీయబడినది. ఖట్మాండులోని విమానాశ్రయము నుండి అతిథి గృహము వరకు మైళ్ళపొడవున బారులుగా నిలబడి నేపాల్ ప్రజలు భారత రాష్ట్రపతికి హర్షధ్వానాలమధ్య స్వాగతమును పలికినారు. ఖట్మాండు పుర పంచాయతి అధ్యక్షుడు భారత రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ గౌరవార్థము యేర్పాటు చేసిన పౌర సన్మానము గూడ అపూర్వమైనదని చెప్పవలెను; కుండపోతగా వర్షము కురియుచున్నా ఖట్మాండు ప్రజలు నిశ్చలముగా నిలిచి సంతోష సంరంభాలతో భారత రాష్ట్రపతికి పౌర సన్మానము జరిపినారు.

విమానాశ్రయలోను, విమానాశ్రయము నుండి అతిథి గృహము వరకును, ఖట్మాండు పుర పంచాయతి జరిపిన పౌర సన్మానము లోను నేపాల్ ప్రజలకు భారత దేశము పట్ల గల ప్రేమాభిమానాలు, గౌరవాదరణలు స్పష్టముగా వెల్లడియైనవి. నిజానికి భారత ప్రజలను, నేపాల్ ప్రజలను వేరు చేయడానికి వీలులేదు; అనేక విధాల భారత, నేపాల్ ప్రజల సంబంధ బాంధవ్యాలు అవిభాజ్యమైనవి. చారిత్రకముగా, భౌగోళికముగా, సాంస్కృతికముగా సాంఘికముగా యే దృక్పథముతో ఆలోచించినా భారత-నేపాల్ దేశాల మధ్య అతి గాఢమయిన సంబంధాలు పెనవేసుకొని యున్నవి. ఇటీవల నేపాల్ రాజు మహేంద్ర తమ భారత పర్యటన సందర్భమున సతీ సమేతముగా దర్శించిన అమర్నాథ్ ఆలయము భారత ప్రజలకు యెంతఆరాధనీయమో నేపాల్ ప్రజలకును అంతే పూజనీయమైనట్టిది. వాస్తవికమైన యీ విషయాలన్నింటిని విస్మరించి నేపాల్‌లోని కొందరు భారత నేపాల్ ప్రజల మధ్య వైరుధ్యాలను కల్పించడానికిప్రయత్నించినారు. నేపాల్ ప్రజలురాజ్యాంగ బద్ధముగా యెన్నుకొన్న శాసన సభను, ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని రాజు మహేంద్ర రద్దు చేయుట జరిగినది; ప్రజాస్వామికానికి, ప్రజాస్వామిక హక్కులకు నేపాల్ లో ప్రమాదము యేర్పడినది; యిది కాదనడానికి వీలులేని సంగతి. ఈవిషయాన్ని మనము యెత్తి చూపినందుకు మనతో నేపాల్‌లోని కొందరు కయ్యానికి సిద్ధపడినారు; రాజు మహేంద్రగూడ యీ 'కొందరి' మాటలకు కొద్ది రోజుల పాటు లోబడుట సంభవించినది. మన దేశముమీది కోపముతో కమ్యూనిస్టు చైనాతో యేవో దగ్గరి సంబంధాలు ఉన్నట్లు నేపాల్ నాయకులు నటించినారు.

కాని కమ్యూనిస్టుచైనాతో సంబంధాలు బంధాల వంటివని యిప్పుడిప్పుడే నేపాల్ రాజు గారికి, ఆయన అనుయాయులకు బోధపడుతున్నది. కమ్యూనిస్టు చైనా చేసిన వాగ్దానాలు గూడ నమ్మదగినవి కావని నేపాల్ నాయకులకు తెలిసివస్తున్నది; వాగ్దానములుచేసిననిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కమ్యూనిస్టుచైనా యిటీవలనే సాధ్యము కాదని చల్లగా ఉపసంహరించుకొన్నది. భారత దేశము మాత్రము యెట్టి ఆర్భాటము లేకుండా నేపాల్ ప్రజల పతన ఆర్థిక సహాయాన్ని నిరాటంకముగా కొనసాగించు చున్నది. భారతదేశము నేపాల్ ప్రజల కొరకు, నేపాల్‌లో నిర్మించు చున్న త్రిభువన్ పాలెట్టు శరవేగముతో పూర్తియగు చున్నది. నేపాల్‌కు ఆర్థికముగా, సాంకేతికముగా సహాయ పడడానికి భారతదేశము తాను చేయగలిగినంత చేయగలదని భారతరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ తమ పర్యటన ప్రారంభ దినము నాడే నేపాల్ ప్రజలకు స్పష్టము చేసినారు. నేపాల్‌కు సహాయ పడడములో మనకు యెంత మాత్రమును స్వార్థము లేదు; శ్రీ రాధాకృష్ణ ఉద్ఘాటించినట్లు మన పొరుగున ఉన్న సోదర దేశము స్వతంత్రముగా, సంపన్నవంతముగా, సుస్థిరముగా స్నేహపూర్వకముగా ఉండడమే మనకుకావలసినది. ఇందుకొరకు మనము నేపాల్ ప్రజల అండన నిలుచుండక తప్పదు; నేపాల్ ప్రజలు యీ విషయాన్ని సరిగా గుర్తించినచో మనపని సుకరము కాగలదు. రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ గారి సుహృద్భావ పర్యటన ఫలితంగా నేపాల్, భారత దేశాల సంబంధాలు మరింత బలపడగలవని ఆశించవచ్చును.

ఇందుర్తిలో శిక్షణ శిబిరం

కరీంనగర్, నవం 6

ఇందుర్తి గ్రామంలో గ్రామ సహాయక శిక్షణ శిబిరాన్ని సుస్తులాపురం పంచాయతీ సమితి మూడురోజుల పాటు నిర్వహించినది. ఇందుర్తి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ బాలకిష్టారెడ్డి ఈ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. పొరుగు గ్రామాలకు చెందిన 50 మందికి అభ్యర్థులకు వేర్వేరు విషయాల్లో శిక్షణ గరపబడినది. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సమితి అధ్యక్షులు శ్రీ ముకుందారెడ్డి ప్రత్యేక శ్రద్ధ గైకొన్నారు. బి.డి.ఓ. శ్రీ మాధవరెడ్డి తదితర అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిబిరంలో శిక్షణ పొందిన అభ్యర్థులు శ్రమదానంచేసి 20 గజాల మేరకు రోడ్డు మరమ్మత్తు చేశారు.

చైనా కష్టాలకు బాధ్యులెవరు?

చైనాపరిపాలకుల ధర్మమా అంటూ ఆ దేశం యిప్పుడు చరిత్రలో కనీ వినంతటి కష్ట పరిస్థితిని చవిచూస్తున్నది. చైనాలో "మేటి ముందడుగు కార్యక్రమం" ఏవిధంగా "మేటి వెనకడుగు కార్యక్రమంగా" తయారైందో, ప్రపంచానికి విదితమే. అంతర్జాతీయ వర్గాలలోగూడా చైనా, చివరకు కమ్యూనిస్టు శిబిరంతోసహా, అందరికీ దూరమై ఏకాకి అవుతున్నదని రానురాను స్పష్టమౌతూనేవుంది.

పరిస్థితులను పరిశీలించుతే చైనా యెదుర్కొంటున్న సమస్యలకు చాలావరకు ఆ దేశం నాయకుల, ముఖ్యంగా చైనా అధ్యక్షుడు శ్రీ మావో సే-టుంగ్, విధానాలే కారణమని తెలియకమానదు. మావో రాజకీయ రంగాన్ని విడిచివెళ్ళితేగానీ చైనా ప్రజలకు మోక్షమున్నట్లు కనిపించదు.

1958 లో మావోసే-టుంగ్ ప్రజా కమ్యూన్ల విధానాన్ని ఆరంభించాడు. ఇప్పుడు పెకింగ్ యుద్ధోన్మాదులకు, కమ్యూన్‌లు, తమ గౌరవానికి సంబంధించిన సమస్యగా తయారయ్యాయి. చైనా నాయకులు వాటిని ఎంత పొగడినా, అసలు విషయమేమంటే తుపాకీగురి తప్పింది. కమ్యూన్‌లు విఫలమయ్యాయి.

ఆయేడే మావో "మేటి ముందడుగు కార్యక్రమాన్ని" ఆరంభించాడు. వ్యవసాయోత్పత్తుల విషయములో, చైనా స్వల్పకాలములోనే "కేపిటలిస్టు" (పెట్టుబడిదారీ) దేశాలను మించగలదని గొప్పలు చెప్పాడు. మూడుసంవత్సరాలు కష్టపడితే 8000 సంవత్సరాలు సుఖం అన్న భావము స్ఫురించే ఒక నినాదాన్ని గూడా మావో అప్పుడు ఆరంభించాడు. అయితే, మావోకు పెద్ద పరాజయం కలిగింది. చైనా ప్రజారిపబ్లిక్, 1961 నుంచి, "మేటి ముందడుగు కార్యక్రమాన్ని" విరమించింది.

వ్యవసాయ విషయంలో సంభవించిన ఈ పరాజయం ప్రాభవం పరిశ్రమలలో గూడా గోచరించింది. మహా రోత్పత్తి విషయంలో సహాయపడటానికి లక్షలాది మంది పారిశ్రామిక కార్మికులను గ్రామాలకు పంపారు. ఈ క్రొత్త జీవితంలో తాము యెదుర్కొవలసి వచ్చిన సరికొత్త పరిస్థితులను గురించి యువకులు ఫిర్యాదు చేశారు. అయితే చైనా మావో చెప్పినదానికి యెదురుచెప్పటానికి వీలులేదు. అతను చెప్పినదాన్ని ఒప్పుకొనివారు నేరస్తులవుతారు. కాబట్టి మావో ఆరంభంలో జారిచేసిన ఉత్తరువుల ప్రకారము పట్టణాలకు చేరుకున్న యువకులు, కార్మికులు, అధికారులపైన ఆధారపడిన యితర వారు అందరూ, తిరిగి మావో ఉత్తరవుల ప్రకారమే వ్యవసాయములో కృషిచేయటానికి గ్రామాలకువెళ్ళారు ఇంతజరిగినా చివరకు ఆహారకొరత సమస్య తీరలేదు.

ఈ ప్రకారముగా ఈ జనమంతా గ్రామాలకు తరలిపోవటంతో ఫ్యాక్టరీలనూ, ఇనుము, ఉక్కు కర్మాగారాలనూ, గనులనూ మూసేయాల్సి వచ్చింది. మిగతా పరిశ్రమలలోగూడా ఉత్పత్తి దాదాపు సగానికిసగం పడిపోయింది.

చైనాలో పనిచేస్తున్న దాదాపు 2000 మంది రష్యా సాంకేతిక నిపుణులను స్వదేశానికి పిలిపించటానికి రష్యా నిర్ణయించటంతో, చైనాలో పరిశ్రమలకు పెద్దనష్టం కలిగింది. చైనాలో పరిశ్రమలను అభివృద్ధిపరచటంలో ఆ దేశానికి సహాయం చేయటానికి రష్యా ఈ నిపుణులను పంపింది. చైనావారికి శిక్షణ యివ్వకుండానే రష్యానిపుణులు, ఆకస్మాత్తుగా ఆ దేశాన్ని విడిచివెళ్ళారు. ప్రస్తుతము నిర్మించబడుతున్న పారిశ్రామికప్రాజెక్టులకు సంబంధించిన బ్లూప్రింటులు కొన్నింటినిగూడా వారు తీసుకువెళ్ళారని తెలుస్తున్నది.

ఈ విధంగా మొత్తంమీద వ్యవసాయం, పరిశ్రమ, రెంటికీ విపరీత నష్టం కలిగింది. చైనా అధికారులు 1960తర్వాత వ్యవసాయోత్పత్తులు, పారిశ్రామికోత్పత్తులు, వీటికి సంబంధించిన లెక్కలు వేటినీ ప్రచురించకపోవటానికి ప్రాముఖ్యముంది. రెండు విభాగాలలోనూ ఉత్పత్తి బాగా తగ్గిపోవటం వల్లనే యిది జరిగి వుండాలి. 1960 లో 15కోట్ల టన్నులు ధాన్య ఉత్పత్తి కాగా అది 1961లో 16కోట్ల టన్నులకు ఆఉత్పత్తి పెరిగిందని అనధికార అంచనాలమీద తెలుస్తున్నది. అయితే, ముఖ్యమైన కొన్ని పంటల విషయములో ఉత్పత్తి తగ్గింది. ఉదాహరణకు వరి ఉత్పత్తి 1958 లో 7 కోట్ల టన్నులకూ (11 కోట్ల 38 లక్షల టన్నుల సరిచి), 1961లో 8 కోట్ల 80 లక్షల టన్నులకు తగ్గింది. అదే విధంగా గోధుమ, ప్రత్తి మొదలైన వాటి ఉత్పత్తి గూడా తగ్గింది. వ్యవసాయోత్పత్తుల విషయములో చైనా యింత వరకు కనివినని తగ్గుదల (చైనా కమ్యూనిస్టు చరిత్రలో) కష్టాలను యెదుర్కొంటున్నట్లు ఈ అంకెలను బట్టి తెలియగలదు.

ప్రజలకు తిండిలేకపోయినా చైనా, ఆహారధాన్యాలను అమ్మి యంత్రాలను కొన్నది. మార్క్సిస్టు సిద్ధాంతాల పరిరక్షించే దేశంగానూ, కమ్యూనిస్టు దేశాలకు నాయకత్వం వహించాలన్న ఆకాంక్షతోనూ. చైనా, అభివృద్ధి చెందని దేశాలకు సహాయం చేస్తూ వచ్చింది, బర్మానుంచి బియ్యాన్నీ, కెనడా, ఆస్ట్రేలియాలనుంచి గోధుమను పొందటానికి చైనా ప్రయత్నించినప్పుడే ఆ దేశం ఆర్థిక వ్యవస్థలోని ఒడుదుడుకు పరిస్థితి స్పష్టపడింది.

1961లో చైనా 60 లక్షల టన్నులకు పైగా ఆహారధాన్యాలను విదేశాలనుంచి కొన్నది, ఇంత ఎక్కువగా ఆహారధాన్యాలనుకొన్నందున చైనాకు 2 కోట్ల 30 లక్షల డాలర్లు ఖర్చు అయింది.

ప్రభుత్వ విధానాలలో [శ్రీ మావో సేటుంగు యేర్పాటుచేసిన విధానాలలో] ఘోరమైన తప్పులు జరగటం వలన చైనాలో ఆర్థిక వ్యవస్థ పట్టాలు తప్పి తారుమారైందని ఈ పరిస్థితి సూచిస్తుంది.

(ఎస్. గోవిందు)

దియమ్ సోదరుడు డిల్కన్ విచారణ?

సైగాన్, నవం 6

చనిపోయినట్టి దక్షిణవియత్‌నామ్ మాజీ అధ్యక్షుడు దియమ్‌సోదరుడు డిల్కన్ దక్షిణ వియత్‌నామ్ నూతన ప్రభుత్వ స్వాధీనంలోకి వచ్చాడు. ఈతను విచారిపబడుతాడని తెలుస్తున్నది.

డిల్కన్ వయస్సు 50 సంవత్సరాలు. దియం హయాంలో ఈతను ఏ అధికార పదవిని నిర్వహించకున్నా దక్షిణ వియత్‌నామ్ ఉత్తర రాష్ట్రాన్ని తిరుగులేనివిధంగా ఏలాడు.

సైగాన్‌కు నాల్గువందల మైళ్ళ దూరంలోగల హ్యూ పట్టణానికివచ్చి అక్కడి యు.ఎస్. సైన్యకార్యాలయంలో ఆశ్రయాన్ని కోరగా యు.ఎస్. అధికారులు దక్షిణ వియత్‌నామ్ నూతన ప్రభుత్వంతో సంప్రదించి అయన్ని ప్రభుత్వవశం చేశారు. డిల్కన్‌వెంట అతని ముదుసలితల్లి గూడా సైగాన్‌కు సైనిక విమానములో చేర్చబడినది.

శాన్‌ఫ్రాన్సిస్కో చలన చిత్రోత్సవం

మూడు భారతీయ చిత్రాలు

శాన్‌ఫ్రాన్సిస్కో, నవం 6

సప్తమ శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో మూడు భారతీయ చిత్రాలు పాల్గొంటున్నవి. వీటిలో ఒకటి కథాచిత్రం. రెండు వారాలపాటు జరిగే ఈ ఉత్సవాలలో ఉన్నత బహుమానాలకోసం జరిగే పోటీలో ఈ చిత్రం పాల్గొంటుంది.

ఈ చిత్రం డైరెక్టరు అరూప్ గుప్తా కర్త ఈయన భార్య రుమా ఈ ఉత్సవాలలో పాల్గొంటున్నారు. శ్రీమతి రుమా ఈ చిత్రంలో ప్రధానభూమిక నిర్వహించింది. చిత్రంపేరు "బనార్సీ" (వేశ్య).

ఈ చిత్రం (బనార్సీ) ఈ వారంలో అమెరికాలో తొలిసారిగా ప్రదర్శింపబడుతుంది. మిగతా రెండు భారతీయ చిత్రాలలో ఒకటి భారత ప్రభుత్వ రేడియో, సమాచారశాఖవారు శ్రీ శాంతివర్మ దర్శకత్వాన నిర్మించిన "లడాఖ్" డాక్యుమెంటరీ, మరొకటి వార్తాచిత్రం.

"బనార్సీ" చిత్రం 17 దేశాలనుంచి వచ్చిన 22 కథా చిత్రాలలో పోటీ చేస్తున్నది.

"బనార్సీ" ఒక పతిత స్త్రీ కథ. ఈ స్త్రీ తన చిన్ననాటి ప్రేమికుని పెండ్లాడి కొత్త జీవితం సాగించ ప్రయత్నిస్తుంది. కొన్ని ఏళ్ళ తరువాత, ఉన్నట్టుండి ఆవిడ రహస్యం వెల్లడవుతుంది. అంతా ఆవిడను గేలిచేస్తారు. మళ్లా ఈ దంపతులు కొత్త జీవితం గడపవలసివస్తుంది.

శాన్‌ఫ్రాన్సిస్కో ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో డైరెక్టరు గుహ కర్త. ఆయన భార్య, సతీమణి రుమా కూడా పాల్గొన్నారు. వీరిని విలేకరులకు పరిచయం చేసి వీరి గౌరవార్థం చాంపేన్ విందు చేశారు. ఈ చిత్రంలో నటించినవారిలో, సుమిత్ర చటర్జీ, అమాయక భర్తపాత్రి- అమూల్ కుమారుదాస్ ఎస్.ముంతాజ్ అహ్మద్ కూడా ఉన్నారు.

శాన్‌ఫ్రాన్సిస్కో చలన చిత్రోత్సవము అమెరికాలో పురాతనమైన అంతర్జాతీయ ఉత్సవం. చాలా పెద్దఎత్తున జరుగుతుంది.

ఆవిరి గుండెతో పుట్టిన బిడ్డలను రక్షించే పద్ధతి

వాషింగ్‌టన్, నవం 6

అవిటి గుండెలతో పుట్టిన బిడ్డలకు పుట్టిన కొద్ది రోజులలో ఆపరేషన్ చేసి వారి ప్రాణాలు కాపాడటంలో అమెరికన్ శాస్త్రవేత్తలు గణనీయమయిన కృషి చేస్తున్నారు. కొందరికయితే పుట్టినరోజే ఆపరేషన్ చేస్తున్నారు.

బాస్టన్ నగరంలో ఒక డాక్టరు ఒక పావు పుట్టిన 12గంటలకే అవిడ్డకు ఆపరేషన్ చేసి జయప్రదంగా చికిత్సచేసి ఆ బిడ్డప్రాణం కాపాడ గలిగాడు. ఇంకా 24 మంది బిడ్డలకు వీరిలో ఒక బిడ్డకు ఏడవరోజున గుండెఆపరేషన్‌లు చేసి వాళ్ళను కాపాడిన ఉదంతాలు తెలిసినవి.

హూస్టన్ (టెక్సస్)లో డాక్టర్లు గత 9 సంవత్సరాలలో ఒక సంవత్సరంలోపు బిడ్డలకు 500 మందికి ఆపరేషన్‌లు చేసినట్టు వెల్లడించ బడింది. వీటిలో చాలభాగం గత కొలది సంవత్సరాలలో జరిగినది. ఫలితముగా దాదాపు మరణించేస్థితిలో ఉన్న 363 మంది బిడ్డల ప్రాణాలను నిలబెట్ట గలిగినట్టు తెలిపారు.

బాస్టన్ శిశు ఆస్పత్రి వైద్య కేంద్రం డాక్టరు విలియం ఎఫ్. బెరన్‌హాల్టు ఇటీవల లాస్ ఏంజిలిస్‌లో జరిగిన అమెరికన్ గుండె వ్యాధుల నిపుణుల సమావేశములో తమ కృషిని గురించి నివేదించారు.

కాగా హూస్టన్ శస్త్ర వైద్యులు (బేలర్ విశ్వవిద్యాలయపు వైద్య కళాశాలకు చెందినవాడు) ఈ వారం శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన అమెరికన్ సర్జన్ల కాలేజీ సమావేశంలో తాము సాధించిన విజయాలనుగురించి తెలిపారు.

డాక్టర్ బిరన్‌హాల్టు ఒక పెద్ద కంప్రెసర్ గదిలో కొత్తగా పుట్టిన బిడ్డలకు చికిత్సచేస్తారు. ఇందలి అధిక పీడనంవల్ల ఆపరేషన్ సమయంలో సహాయ డాక్టర్లు బాలల రక్తములో ప్రాణవాయువు కావలసినంత ఉండేలాగా చేయటానికి వీలవుతుంది.

ఇటీవల ప్రెసిడెంట్ కెనడీ సతి పసివిందించినప్పుడు ఆ పుట్టిన బిడ్డను కాపాడటానికి చేసిన ప్రయత్నంలో ఈ చేంబర్ [గది] లోనే ఉంచారు. ఈ గదిలో బిడ్డలకు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు లేకగా జరుగవేలున్నది.

ఒక బిడ్డ పుడుతూనే హృదయ కోశములో కవాటాలు మూతపడి ఉన్నవని తెలుసుకున్న డాక్టర్ బిరన్‌హాల్టు ఆ బిడ్డకు పుట్టిన 12 గంటలలోనే ఆపరేషన్ చేశాడు. ఈ శస్త్ర చికిత్సలో హృదయ కోశములో ఒక రక్తనాళాన్ని దారితప్పించి అదనపు రక్త సరఫరితత్తులలోకి ప్రవహింపచేసి ఆక్సిజనిని అందుకునేట్లు చేయగలిగారు. బిడ్డ కొంచెంపెరిగి పెద్దదైన తరువాత మరొకసారి ఆ హృదయ కోశానికి ఆపరేషన్ చేయటానికి వీలయ్యేవరకు ఆ బిడ్డ జీవించటానికి ఈ విధంగా అవకాశం ఏర్పడింది.

ఇట్లా రక్త ప్రసార విధానములో లోపంతో పుట్టినబిడ్డలను "బ్లూబేబీలు" అంటారు. వీరిరక్తానికి ఈ లోపం వల్ల ఆక్సిజన్ లభించదు. ఫలితంగా వారి శరీరాలు నీలవర్ణంగా మారిపోతుంటవి.

ఇండియా - ఫార్మోసాల మధ్య సాన్నిహిత్యం

నెరపపలసిన ఆవశ్యకత కలదని ఎం. ఆర్. మాసానీ అభిప్రాయం

బొంబాయి, నవంబరు 6

కమ్యూనిస్టు చైనా, ఇండియా, ఫార్మోసాలకు విరోధి కావున ఈ రెండు దేశాల ప్రజలు పరస్పర సంబంధాల అభివృద్ధి చేసుకోవాలనిస్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. ఆర్. మాసానీ సూచించారు.

శ్రీ మాసానీ ఈ మధ్య ఫార్మోసా క్విమోయ్ దీవుల పర్యటించివచ్చారు. చాంగ్-కై-షేకు తోను ఫార్మోసా ప్రభుత్వపు ఇతర నాయకులతోను కలిశారు. బొంబాయిలోని ప్రపంచ వ్యవహారాల భారతీయ సమితి ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ మాసానీ నిన్న ప్రసంగిస్తూ ఇండియా - చైనా సంబంధాలు, టిబెట్ సమస్యపై తాము చేసిన ప్రశ్నలకు చాంగ్ కై షేకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారని అన్నారు. ఫార్మోసా, టిబెట్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని గుర్తిస్తుందని, చైనా నేషనలిస్టులు చైనా నడిగడ్డపై అధికారంలోనికి వచ్చిన ఇండియా - చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవడం సులభమవుతుందని ప్రెసిడెంట్ చాంగ్ కై షేకు మాసానీతో అన్నారట. పెకింగ్ ప్రభుత్వం కొంతబలాన్ని ప్రదర్శించగలదే కాని భారతదేశంలోకి చొచ్చుకొని వస్తుందని తాము ఎప్పుడు భావించలేదని ఫార్మోసా ఒక వైపు ప్రక్కలో బల్లెంవలె ఉండగా చైనా కమ్యూనిస్టులు ఎక్కువగా విజృంభించే అవకాశం లేదనికూడా చాంగ్ కైషేకు తెలిపారట.

ఫార్మోసా విద్యా, వ్యవసాయం, పరిశ్రమల రంగంలో చాలా అభివృద్ధి చెందినదని ఆ దేశ ప్రజలలో 90శాతం విద్యావంతులని ప్రపంచంలో ఎక్కడికి పరి ఉత్పత్తి జపాన్ తర్వాత ఫార్మోసాలోనే అధికమని శ్రీ మాసానీ నుండి భారతదేశం నేర్చుకొనవలసినది గూడా చాలా కలదని శ్రీ మాసానీ అన్నారు.

'రష్యాలోభారతీయులు హాయిగా ఉన్నారు'

డాక్టర్ డి.ఎస్. రెడ్డి వెల్లడి

హైదరాబాదు, నవంబరు 6

సోవియట్ యూనియన్‌లో స్థిరపడిపోయినట్టి - డాక్టర్ సీతారామయ్య, డాక్టర్ లక్ష్మణ్‌రావులాంటి భారతీయులు అక్కడ చాలాహాయిగా ఉన్నారు" అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ డి.యస్.రెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు. ఆయన ఇటీవల సోవియట్ యూనియన్ సందర్శించివచ్చారు. మామూలు కూలీలు మరియు జీతాలు తక్కువ ఉన్నప్పటికీ, సోవియట్ యూనియన్‌లో మరికేటలుగానీ, బిచ్చగాళ్ళుగానీ లేరనీ డాక్టర్ రెడ్డి తెలిపారు.

ఆ దేశంలో ఇంటి అద్దెలు చాలా తక్కువ అన్నారు. అక్కడి ప్రజలు తీవ్ర ఆలోచనాపరులనీ, చలిపిచేష్టలకు పాల్పడరనీ అన్నారు.

ఒపేరాలు, సినిమా హాళ్లు ఇతర వినోద కేంద్రాలు సదా జనంతో నిండి ఉంటాయనీ, అడ్వాన్సులో బుక్ చేసుకోకపోతే టికెట్లుగానీ, ప్రవేశంగానీ దొరకడం కష్టమన్నారాయన.

ప్రెస్ కౌన్సిల్ బిల్లు

పార్లమెంటు వచ్చేసమావేశంలో ప్రవేశ పెట్టబడుతుందని

శ్రీ సిన్హా వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 6

పార్లమెంటు శీతాకాల సమావేశములో ప్రెస్ కౌన్సిల్ బిల్లు ప్రవేశ పెట్టబడుతుందని. అయినా ఇది ఈ సమావేశంలో ఆమోదింపబడే అవకాశ మున్నదని తాముతలచడం లేదని కేంద్ర సమాచార ప్రసారాలశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్న తెలిపారు.

"పత్రికలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయి వానికి న్యూస్ ప్రింట్ కొరత ఉన్నది. మనదేశంలో పత్రికల సర్క్యులేషన్ గూడాతక్కువే. మధ్యరకం పేపర్లకు ఆరునెలల కాలానికిగాను న్యూస్ ప్రింట్ విషయమై ప్రభుత్వం కొంతరిలీఫ్ ఇచ్చింది" అని శ్రీ సిన్హా తెలిపారు.

న్యూస్‌ప్రింట్ విషయమై మన దేశం యెప్పటివరకు స్వయం సమృద్ధమవుతుందని ఒక విలేకరి ప్రశ్నించగా ప్రభుత్వం స్వయం సమృద్ధతా సాధనకు కృషిచేస్తున్న

మేలిమి బంగారంపై ముద్రలు

1968 డిసెంబరు 31 వరకూ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, నవం 6

మేలిమి బంగారం ఉత్పత్తిదార్లూ, అమ్మకందార్లూ, అట్టి బంగారం ప్రతి ముక్కమీద, దాని స్వచ్ఛత మూ, తయారీ తేదీనీ, ఆ ఉత్పత్తిదారు పేరు యితర సమాచారంతెలిపే వివరాలతో ముద్రివేయాలని బంగారం కంట్రోలు నిబంధనలలో నిర్దేశించ బడింది.

ఆ ముదను బంగారం కంట్రోలు నిబంధనల నిర్వహణాధికారి నమోదు చేసి, ఆమోదించాలి. ఆ ముద్రిలో చేరవలసిన వివరాలు యింకా పరిశీలన లో వున్నందున, మినహాయింపు గడువు 1968 డిసెంబరు 31 వ తేదీ వరకు పొడుగించబడింది. ఆ గడువు లోగా అట్టి ముద్రివేయవలసిన అవసరము వుండదు.

సైగాన్ నూతన ప్రభుత్వ పరిగణన

కౌలాలంపూర్, నవం 6

దక్షిణ విరుత్నామ్‌లోని నూతన ప్రభుత్వాన్ని మలేషియా ప్రభుత్వము గుర్తించింది.

4వ సంయుక్త వారం

ఫిలిమ్స్ అండ్ టెలివిషన్ (62)

ఉస్తాదోంకే ఉస్తాద్

(ఆట ముగింపును బయలుపరచకండి)

తా: అశోక్ కుమార్, ప్రదీప్ కుమార్, షకీల్, జానీవాకర్, హెలెన్, అన్వర్, షకీలాబాను, షేక్ ముక్తార్.

దర్శకత్వం: బ్రిజ్. సంగీతం: రవి.

ప్యాలెస్ సికింద్రాబాద్ అలంకార్ హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు సింధ్-లామార్

-మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.



హైదాబాద్-ఎ

శుక్రవారం నవంబరు 8

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము, 7-30 వేదారణ్యం వేదమూర్తి: నాదస్వరం, 7-45 ఎస్. ఎ. మవర్‌కర్: ఖయాల్, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-40 హిం-వా, 1-50 తె-వా 2-00 హైదాబాదు బివలె, 2-10 ఉ-వా, 2-20 హైదాబాదు బివలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రసుతాంశము, 6-20 మరాటీ శ్రోతలకు 7-00 తె-వా 7-15 గాంధీపథ్, 7-30 హైదరాబాదు బివలె, 8-55 ప్రసుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 హైదాబాదు బివలె, 10-30 ఆం-వా, 10-35 హైదాబాదు బివలె, 11-00 ప్రసార సమాప్తి.

హైదాబాద్-బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

(హైదరాబాదు మాతమే)

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదాబాదు ఎవలె, 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాదు ఎ వలె, 12-10 వేణువు, 12-30 హైదాబాదు ఎ వలె, 2-00 వి బాలసుబ్రహ్మణ్య భాగవతర్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6.00 హైదాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 రేడియో సంగీత సమ్మేళన్ మద్రాసు నుండి రిలే), 8-55 హైద్రాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లములో, 9-25 విరామ సంగీతము, 9-30 రేడియో సంగీత సమ్మేళన్ (తిరుచ్చి నుండి రిలే), 11-00 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీ 840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం-వా 6-45 భక్తి రంజని (హైదాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీమార్గము. 7-30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం, 8-00 ఆం-వా, 8-15 దేశభక్తి గేయాలు (హైదాబాదు నుండి రిలే), 8-30 హైదాబాద్ ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 రేడియో న్యూస్‌రిల్, 12-20 భారత దేశము: చైనా భూతము, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతసమ్మేళన్ (మద్రాసు నుండి రిలే), 8-55 ప్రసుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 స్వరలహరి, 9-30 రేడియో సంగీత్ సమ్మేళన్, 10-30 ఆం-వా, 10-35 రేడియో సంగీత్ సమ్మేళన్, 11-00 ప్రసార సమాప్తి.

14 వ సంయుక్త వారం

రావల్ ఫిలిమ్స్:

దిల్ హీ తో హై

★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్ హుసేన్, సబితా ఛటర్జీ.

జమ్‌ఖుడ్ నటరాజ్

హైదాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు

పిక్చర్ ప్యాలెస్- నిజామాబాద్

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేడు

ఉ॥ 10-30 మరియు 2-15

ప్రత్యేక ఆటలు:

రాజశ్రీ ప్రొడక్షన్స్:

మంచి మనసుకు మంచి రోజులు

తెలుగు

తా: ఎన్. టి. రామారావు, రాజసులోచన, రేలంగి.

రాహత్ మహల్

ముషీరాబాద్, హైదాబాద్.

1975 నాటికి అంగారక గ్రహాన్ని చేరడానికి ప్రయత్నాలు

ఖగోళపరిశోధకసంస్థలు వేసుకొన్న కార్యక్రమాలలో అంగారక గ్రహానికి మానవుణ్ని పంపడమనేది కూడా ఒకటి. మానవుడింకా చంద్రుని తిరిగే దశలోనే వున్నాడు గనుక అంగారక గ్రహానికి వెళ్ళే ప్రయత్నం ఇప్పుడు సాధ్యపడేదేనా అని అడగవచ్చు.

మొదటి విషయం: అంగారక గ్రహాన్ని చేరుకోడానికి ఒక సంవత్సరము పడుతుంది. అంటే ఆ వెళ్ళే అంతరిక్ష యాత్రికుడు సంవత్సరకాలం భారరాహిత్యస్థితిలో వుండవలసి వస్తుందన్నమాట. దానికి మానవ శరీరము తట్టుకోగలదా? ఇది తెలుసుకోవాలంటే మానవుణ్ని రోదసిలోకిపంపి భూమిచుట్టూ అనేకసార్లు ప్రదక్షిణం చేయించవలసి వుంటుంది భారరాహిత్య స్థితిలో మానవుడు ఎక్కువ కాలము బతకలేడనుకుంటే అతనికి కృత్రిమ పద్ధతులద్వారా బరువును కల్పించాలి. అతడు ప్రయాణించే అంతరిక్ష నౌకను దాని ఇరుసుమీద అది చక్రభ్రమణంలో తిరిగేటట్లు చేయడంద్వారా ఇది సాధించవచ్చు. దానిపై పరిశోధనలు జరుగుతున్నాయి.

రెండవది: అంగారకగ్రహానికిపంపే అంతరిక్షనౌక చాలా పెద్దదిగా వుండవలసి వస్తుంది. కనుక దాన్ని పైకి పంపడానికి ఎంతో శక్తిమంతమైన సాధనాలు కావాలి. ఆ నౌకను భాగాలుగా పంపి అంతరిక్షం వాటిని కూర్చే విధానం కూడా ఒకటుంది, కాని అది అంత మంచిమద్ధతికాదు. ఎందుకంటే అంతరిక్షంలో ఆ నౌకనే పంపడం ఉత్తమం.

మూడవది: అంగారక గ్రహానికి ప్రయాణమంటే దాని వాతావరణములోకి వెళ్ళడం, దానిమీద దిగడము, అక్కడి నుంచి మళ్ళీ ఎగరడము, తిరిగివచ్చి భూమి మీద దిగడము ఇవన్నీ వుంటాయి. అంగారక వాతావరణంలోకి చొరబడితే దానిమీద దిగడము కష్టంగాదు. చంద్రునిమీద దిగడము కంటె అది తేలిక. ఎందుకంటే చంద్రునిచుట్టూ ఏ విధమైన వాయువు పరివేష్టించి లేదు. దిగడం సులభమైనా అంగారకగ్రహం నుంచి పైకి ఎగరాలంటే ఎక్కువ శక్తిమంతమైన రాకెట్ ఇంజను కావలసివస్తుంది. చంద్రుని నుంచి ఎగిరిరావడానికి అంత శక్తి వంతమైన ఇంజను అక్కర్లేదు. అంతేగాక ఎక్కువ వేగంతో వస్తే తిరిగి భూమిమీద దిగడం కష్టమైపోతుంది. దారిలో నౌక వేడెక్కిపోవచ్చు కూడా.

నాల్గవది: అంగారకునిలోకి మనిషిని పంపడానికి ముందు ఆ గ్రహాన్ని గురించి, దాని కి పోయేమార్గాన్ని గురించి, వివరంగా పరిశోధించవలసి వుంది.

ఐదవది: ఈ ప్రయాణానికి సంబంధించిన ఇతర సమస్యలు కూడ చాలా వున్నాయి. వాటిపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. అవి పూర్తి కాలేదు.

1975 నాటికి చేరాలని ప్రయత్నం

ప్రయాణానికి మనం సిద్ధంగా వుండడమేగాక, ఆ సమయానికి ఆ గ్రహం భూమికి దగ్గరలో వుండేటట్లు కూడా చూసి ప్లాను చేసుకోవాలి. లేకపోతే ఎంతో శక్తివంతమైన రాకెట్ ఇంజనులు కావలసివస్తాయి. వాటికిఇంధనం కూడ ఎక్కువ ఖర్చుఅవుతుంది. అంగారకుడు, భూమి, సూర్యుడు ఒకే లైనులోవుంటూ, సూర్యునికి అంగారకునికి మధ్య భూమి వుండే పరిస్థితి రెండేళ్ళకోసారి సంభవిస్తూ వుంటుంది.

అటువంటి పరిస్థితి 1963 ఫిబ్రవరి నెలలో వచ్చింది. అప్పుడు సోవియట్ యూనియన్‌లో అంగారకుని గురించిన పరిశోధన తీవ్రంగా జరిగింది. అంతకంటె అనుకూలమైన పరిస్థితి, అంటే అంగారకుడు భూమికి అతి దగ్గరలో వుండే పరిస్థితి, 15-17 ఏళ్ళకోసారి వస్తుంది. అది 1971 లో వస్తుంది. కాని అప్పటికి మన ప్రయాణపు ఏర్పాట్లు అన్నీ పూర్తికావు.

మళ్ళీ ఈ మూడు గ్రహాలూ ఒకే లైనులో వుండడమనేది 1973, 75 లలో సంభవిస్తుంది. దాని తరువాత 1985 వరకూ అంగారకుడు మనకు చాలా దూరమై పోతాడు.

అంతేగాక అప్పుడు సూర్యుడుకూడ చాలా తీవ్రంగా వుంటాడు.

లెక్కలు వేసిచూస్తే 1981 నాటికి అంగారకుని చేరే అంతరిక్ష నౌకను పంపడానికి, 1971 నాటికే చేరే నౌకకు కావలసిన రాకెట్ ఇంజనుకంటె మూడు రెట్లు శక్తివంతమైన ఇంజను కావాలని తేలింది. 1975-85 మధ్యకాలం ప్రయాణానికి అనుకూలమైనది కాదు. 1985 వరకు వేచి వుండాలంటే చాలాకాలం వృథాఅవుతుంది. అందుచేత 1975 అనుకూలముగా వుండవచ్చు. 75 లో ప్రయాణం సాగించడంకోసం సన్నాహాలు ఇప్పటినుంచే ఆరంభమయ్యాయి.

డెన్మార్కు యువరాణి రాక

న్యూఢిల్లీ, నవంబరు 6

డెన్మార్కు యువరాణి మార్గెట్ నేటి ఉదయం యిక్కడికి వచ్చారు. వీరు భారత దేశాన్ని అధికారికంగా దర్శిస్తున్నారు.

కర్ణాటక సంగీతంలో భక్తి సంప్రదాయం

మద్రాసులో వీణ నేర్చుకొన్న అమెరికన్ సంగీత కోవిద అనుభూతి

మద్రాసు, నవంబరు 6

సంగీతం "ఎంయుజ్య సాధన" మార్గమన్న భారతీయ సంప్రదాయంమద్రాసులో కర్ణాటక సంగీత రీతుల పరిశోధనచేస్తూ వీణ నేర్చుకొంటున్న అమెరికన్ సంగీత శాస్త్రజ్ఞురాలు శ్రీమతి జేమ్స్ గ్లాడెన్‌కి గొప్పగా నచ్చింది. ఈమె యేల్ విశ్వవిద్యాలయం నుంచి సంగీత శాస్త్రంలో ఎం. ఏ. డిగ్రీ తీసుకొన్నది.

ఈ 24ళ్ళ యువతి ఫుల్ బ్రయిట్ సహాయ వేతనం (స్కాలర్ షిప్)పై గత ఆగస్టు 1 న మద్రాసువచ్చి ఇక్కడ సంగీత పరిశోధన చేస్తున్నది. తాను తిరిగి వెళ్ళి అమెరికాలో పాశ్చాత్య సంగీత అధ్యాపకురాలుగా పని చేసేటప్పుడు ఇక్కడ తాను నేర్చుకొన్న కర్ణాటక సంగీత బాణీలను తన పాఠాలలో చేర్చి విద్యార్థులకు నేర్పాలని ఆమె ఆకాంక్ష.

తనకు గత ఏడు సంవత్సరాలుగా కర్ణాటక సంగీతంపట్ల ఆసక్తి ఉన్నదని చెప్పింది. అమెరికాలో కర్ణాటకసంగీత కచేరీలు కొన్నిటికి వెళ్ళివిన్నది. వాటి వల్ల ఆమెలో ఈ భారతీయ సంగీతం పట్ల ఆసక్తిపుట్టి పెరిగింది. భారతీయ సంగీతంలో గాత్రపు బాణీలు అద్భుతంగా ఉటవంటుందామె. భారతీయ, పాశ్చాత్య సంగీతాలలోని విభిన్న సంప్రదాయాలను గురించి చెబుతూ కర్ణాటక సంగీత సేవ చేసేవారిలోనూ, దానిని అభ్యసించే వారిలోనూ వెల్లివిరిసేభక్తి ఆరాధనాభావాలు ఆమెకు గొప్పగా నచ్చినవి. ప్రాచీన గ్రీకుచర్చి సంగీతాలను ఇది స్ఫురణకు తెస్తుందన్నదామె.

కర్ణాటక సంగీతంలో రాగాలాపనలోగల లాలిత్యాన్ని బహుళ వైవిధ్యాన్ని ఆమె శ్లాఘించింది. "పాశ్చాత్య సంగీతంలో 20 భిన్నవర్ణాలున్నవి. కాగా భారతీయ సంగీతంలో ఒకే వర్ణంలో 20 భిన్న ఉపవర్ణాలుఉన్నవి" యెహూదీ మెనూహిన్ వ్యాఖ్యను శ్రీమతి గ్లాడెన్ ఈ సందర్భములో ఉదాహరించింది.

కర్ణాటక సంగీత సాధనలలో భక్తి మార్గావలంబనం తనకేమీ కష్టమనిపించలేదన్నదీ అమెరికన్ యువతి. పాశ్చాత్య సంగీతంవంటి భిన్న వాతావరణంలో సంగీతం అభ్యసించి ఉన్న తనవంటి విదేశీయులకు కర్ణాటక సంగీతాభ్యాసం కష్టమన్న వాదాన్ని ఆమె శంకించింది

ఈమెతోపాటు ఈమె భర్తకూడా మద్రాసు వచ్చారు. ఈయన పేరు జేమ్స్ గ్లాడెన్. యేల్ విశ్వవిద్యాలయం లలిత కళలలో ఎం. ఏ. డిగ్రీ ఈయనకున్నది. ఈయన చిత్రకళాకారుడు. చిత్రలేఖనంలో "సాంప్రదాయక రీతులను అధిగమించి" నవ్యత్వాన్ని సాధించాలన్న ఆశయాలుగల వ్యక్తి. భారతీయ ప్రజలు, జనసందోహాలు తన కళా సాధనకు గొప్పగా దోహద మిస్తున్నందుకు ఈయన సంతోషం వెల్లడించారు. "భారతదేశం గురించిన నా ఆసక్తి హెచ్చుగా దృశ్య సంబంధమైనది" అని అంటూ భారతదేశం చూచిన తరువాత చిత్రలేఖనంలో కొత్త భావాలు, రీతులు తనకు స్ఫురిస్తున్నవన్నారాయన.

ప్రతి జిల్లాపై వార్తా చిత్రం నిర్మాణం

మంత్రి పి. వి. ఉద్ఘాటన

హైద్రాబాదు, నవం 6

ఒక జిల్లాలోని ప్రధాన విశేషాలను ఇతర జిల్లాలోని వారికి తెలియజేయడానికిగాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు, జిల్లాలవారీగా వార్తా చిత్రాలు తయారు చేసే కార్యక్రమాన్ని త్వరలో ప్రభుత్వం ప్రారంభించనున్నదని న్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న ఇక్కడ తెలిపారు.

"మహారాష్ట్ర లోక కళా దర్శన్" మాదిరిగా "ఆంధ్రకళా దర్శన్"ను సమర్పించాలని ఆయన సూచించారు.

పూనా కళా సంఘం ప్రదర్శించిన "మహారాష్ట్ర లోక కళా దర్శన్"కు అధ్యక్షత వహిస్తూ మంత్రి పై విధముగా తెల్పారు.

మహారాష్ట్ర జీవితానికి మరియు ఆంధ్రుల సంస్కృతికి సాన్నిహిత్యం ఉందని ఆయన అన్నారు.

రాయబారి బోల్జు వాషింగ్టన్ పయాణం

న్యూఢిల్లీ, నవంబరు 6

అమెరికా రాయబారి చెస్టర్ బోల్జు అనేక ముఖ్య వ్యవహారాలను గురించి చర్చలు జరిపి రావటానికి ఈ నెల 10వ తేదీన వాషింగ్‌టన్ వెళ్ళుతారు.

శ్రీ బోల్జు తాను వాషింగ్‌టన్‌లో రెండు వారాలపాటు ఉండవచ్చు నను కుంటున్నారు. ఆ తర్వాత ఆయన సరాసరి ఢిల్లీ తిరిగి వస్తారు.

పెద్ద మొత్తం 'కూలీల' సాధనకు సమ్మె కొనసాగించాలంటు

వ్యవసాయ కార్మికులకు సంఘం పిలుపు

హైద్రాబాద్, నవం 6

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సప్తమ సమావేశం చీరాలలో ముగిసినది. 25 వేల మందికి పైగా హాజరైన ఈ సమావేశంలో శ్రీ ఎ కె. గోపాలన్, పి. సుందరయ్య, టి. నాగిరెడ్డి, బాపనయ్య, కె. మనోహర్ రావులు పాల్గొంగించారు. ఈసమావేశానికి 515 మంది ప్రతినిధులు, 156 మంది సంఘానికి సంబంధించిన ప్రతినిధులు రాష్ట్ర మంతటినుండి వచ్చారు. కె. ఎల్. నరసింహారావు సదస్యులకు స్వాగతము చెప్పారు.

కూలీ ధర, బంజరు భూముల సమస్యపై ఈ సమావేశం ప్రధానముగా చర్చించినది. మొత్తము రాష్ట్రాన్ని రెండు మండలాలుగా విభజించాలనీ, భారీపనికి సంబంధించిన ఒక మండలంలో ప్రతిరోజు రు.2 మరియు రు.1-50 కూలీ నిర్ణయించాలనీ, సాధారణ పనికి సంబంధించి ఒక మండలంలో రు.1-50 మరియు ఒక రూపాయి నిర్ణయించాలని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలీలను మార్చి పెంచాలనీ ఈసమావేశం తీర్మానించినది.

రానున్న పంటకాలములో అధిక కూలీల కోసము ప్రచారోద్యమాన్ని కొనసాగించాలనీ ఈ సమావేశము రాష్ట్రంలోని వ్యవసాయ కూలీలకు పిలుపు ఇచ్చినది. అవసరమైతే అట్టి అధిక వేతనాలు పొందడానికి సమ్మె కొనసాగించాలనీ పేర్కొన్నది.

బంజరుభూముల పంపిణీ సమస్యపై ప్రభుత్వము అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాన్ని ఈ సమావేశం తీవ్రంగా విమర్శించినది. అదనపు భూమిశిస్తు చట్టాన్ని విమర్శిస్తూ దాన్ని రద్దు చేయాలని కూడా ఈ సమావేశం కోరినది.

పోభాలోయ సందర్శనకు రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రయాణం

కాట్మండు, నవం 6

పశ్చిమ నేపాల్‌లోని పోభాలోయను దర్శించడానికి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేటి ఉదయము ఇక్కడి నుండి బయలు దేరారు.

రాష్ట్రపతి ఆలోయలోగల నేపాల్ రాజు వేసవి కుటీరంలో మధ్యాహ్న భోజనంచేస్తారు. అచ్చటగల సరస్సుల్లో హిమాలయపర్వత శ్రేణులలోని ధవళగిరి అన్నపూర్ణశిఖరాలు ప్రతిబింబిస్తూ ప్రకృతి రామణీయకత ఎంతో మనోహరంగా ఉంటుంది.

ఈ లోయలో భారత ప్రభుత్వము ఇచ్చిన విరాళాలతో నిర్మించ బడిన ఆస్పత్రిని, పాఠశాలను దర్శిస్తారు.

ఇండియాకు 250 అగ్ని ప్రమాద నివారణ పంపులు

న్యూఢిల్లీ, నవం 6

అగ్ని ప్రమాదాల నివారణకు ఉపయోగపడే 250 పంపులను ప్రసిద్ధి చెందిన బ్రిటిష్ సంస్థ కవెంట్రి క్లయిమాక్సు ఇంజన్స్ లిమిటెడు సప్లయ్ చేయనున్నది. వీటి ఖరీదుపా 70,000 లు ఉంటుంది. అవసరపడే చోటుకి సులభంగా వీటిని తీసుకు వెళ్ళవచ్చు. జాగు ఆర్ కార్సులిమిటెడు తాలూకు సంస్థలలో ఒకటి కవెంటి క్లయిమాన్స్ ఇంజన్స్ లిమిటెడ్.

ఈ పంపునకు 750 సి.సి. పవరు యూనిట్ ఉంటుంది. చదరపు అంగుళానికి 100 పౌన్ల ఒత్తిడిలో నిమిషానికి 100 ఇంపీరియల్ గాలన్ల నీటిని తోడ గలదు. ఒక్కొక్క పంపు బరువు 220 పౌనులు మాతమే కొలతలు 30"×20"+24"

6గురు నిజామాబాదు మున్సిపల్ కౌన్సిలర్‌ల ఎన్నిక రద్దు

మున్సిపల్ బకాయాల సకాలంలో చెల్లించన దున

నిజామాబాద్, నవంబరు 6

నరసింగరావు మరో ముగ్గురు కౌన్సిలర్లు పెట్టుకున్న పిటిషన్ ను విచారించి నిజామాబాద్ జిల్లాకలక్టరు కె. వి. నటరాజన్ నిజామాబాదు పట్టణమునిసిపల్ కౌన్సిలర్లు ముంతాజ్ అలి, బి. మల్లప్ప, మహమ్మద్ ఖమరొద్దీన్, నారాయణరావు, పోశెట్టి, ఎ. శ్రీమన్న ఎన్నిక చెల్లనేరదని ఉత్తర్వు చేశారు.

ఈ ఆర్గురు కౌన్సిలర్లు మున్సిపాలిటీకి బాకీఉన్న పన్ను బకాయాల సకాలములో చెల్లించనందున వీరి ఎన్నిక చెల్లనేరదని కలక్టర్ తీర్పు యిచ్చారు. ఈ ఆరుగురి ఎన్నిక చెల్లనందున ఈ నెల 21వ తేదీన నిజామాబాదు మునిసిపల్ చెయిర్మెన్ కె.వి.గంగాధర్‌పై ప్రవేశపెట్టవలసిన అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నీలు లేకుండా అయింది. అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులసంఖ్య 17 ఉండాలి. వీరిఎన్నిక రద్దయినందున యిప్పుడు మునిసిపల్ కౌన్సిలర్లు 15 మందే మిగిలారు.

పద్మశాలి హాస్టల్

మానిటోరియల్ బోర్డు ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవం 6

నవంబరు 4వ తేది సాయంత్రము 6-30 గంటలకు డా॥ దివాకర్ల వేంకటావధాని (ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రోపన్యాసకులు) చే పద్మశాలి హాస్టల్ మానిటోరియల్ బోర్డు ప్రారంభోత్సవము జరుపబడినది. దీనికి శ్రీ గుంటకనర్సయ్య పంతులు అధ్యక్షత వహించారు.

దక్షిణాఫ్రికారు సూనె ఎగుమతులు

న్యూయార్కు, నవం 6

దక్షిణాఫ్రికారు సూనె లేక మూడు ఉప్పులు [illegible] ఎగుమతి చేసుకోవడమని 28 ఆఫ్రికా ఆసియా దేశాలు అభ్యర్థించాయి.

అహ్మదాబాదు పు ప్రధానిసమావేశాలు

అహ్మదాబాద్, నవం 6

అహ్మదాబాద్ కుటకరోజుమకాంపై ప్రధాని సమావేశాలు వచ్చారు.

వారు అమ్మకం

వాచ్ గార్డ్

మోడల్ 1952.

సంప్రదించండి:

అబిడ్ ప్రెసెస్

అబిడ్‌రోడ్, ఫోన్: 95892

A. A.

22వ వారం!

ప్రభాత్ హైదరాబాద్ — సెలెక్టు లోలాకం

ఆటలు: 2-45, 6.00, 9-30.

12 వ సంయుక్త వారం

రవీంద్రభారత్ ప్రొడక్షన్స్,

లక్షాధికారి

సాగర్ - హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30

లక్ష్మి వరంగల్ — మోహన్ నిజామాబాద్

—వాణి విడుదల

నేడే స్త్రీలకు ప్రదర్శనము

ఉదయం: 10-30 గంటలకు

కమల సర్కస్

మల్టీకలర్ స్పాట్ లైట్లతో నిరవధికంగా నిర్వహించ బడును.



ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ - హైద్రాబాద్-ఆం.ప్ర.

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-30, 9-00

ఆదివారం 4 ఆటలు: 10-00, 3-00, 6-30, 9-30

రేట్లు: బాక్స్‌సీట్: రు. 5-00, స్పెషల్ తరగతి: రు. 3-50 మొదటితరగతి: రు. 2-80, రెండవ తరగతి: రు. 1-56 గ్యాలరీ: 0-84 న. పై.

గ్యాలరీ మినహా మిగతా అన్ని తరగతులకు ఉదయం: 9-00 నుండి 12-00 గం. వరకు అడ్వాన్సు బుకింగ్

నేటిరాత్రి — నేటిరాత్రి

ఎవరెస్టు పిక్చర్స్: సునేరినాగిన్

(కలర్‌లో 9 రీల్స్ గలవు)

దర్శకత్వం: బాబూభాయ్ మిస్త్రీ. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

రాయల్ హైదరాబాద్ — కృష్ణా హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

రేపటి నుండి: నటరాజ్-సికింద్రాబాదు.

—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

నేటిరాత్రి — నేటిరాత్రి

షమ్మీకపూర్ సన్నివేశ పాత్రలో ప్రముఖ నటుడు.

విక్రం ప్రొడక్షన్స్ (మద్రాస్)

"ప్యార్ కియాతో డర్నా క్యా"

తా: షమ్మీకపూర్, బి. సరోజాదేవి, ప్రాణ్, సుభాఖోటె, ఆగ, పృథ్వీరాజ్ కపూర్, ఓ. ప్రకాష్, హెలెన్, నజీర్ హుసేన్.

నిర్మాణం: మరియు దర్శకత్వం: బి. ఎస్. రంగా.

సంగీతం: రవి. పాటలు: షకీల్.

నారంగ్-హైదరాబాద్, పర్‌కండిషన్డు — మనోహర్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు మోహన్ - బారంగాబాద్ — విజయ- లాతూర్

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి — నేటిరాత్రి

భయంకర పోరాటములు, అత్యద్భుత వినోదములతో నిండిన [illegible] చిత్రాన్ని తప్పక చూచి ఆనందించండి.

విఠల్ ప్రొడక్షన్స్:

గురువును మించిన శిష్యుడు

తా: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, సత్యనారాయణ, లంకాసత్యం, ముక్కామల, రాజశ్రీ, బృందావనం.

నిర్మాత మరియు దర్శకుడు: బి. విఠలాచార్య. సంగీతం: కోదండపాణి.

అశోక్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

తదుపరి మార్పు: లక్ష్మి-వరంగల్.

—పూర్ణ విడుదల.

వ్యవసాయ పరిశోధన సంస్థల వ్యవస్థీకరణపై పరిశీలన

ప్రభుత్వంచే నిపుణుల సంఘం నియామకం

న్యూఢిల్లీ, నవం 6

భారతదేశంలో పరిశోధక వ్యవస్థను సమీక్షించి పరిశోధన సంస్థల ఏర్పాటులో జరగవలసిన మార్పులను గురించి సూచనలు చేసే నిమిత్తం భారత ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కూడిన వ్యవసాయ పరిశోధన సమీక్షా బృందాన్ని నియమించింది.

ఈ బృందానికి అమెరికా ప్రభుత్వ వ్యవసాయశాఖ, పంటల పరిశోధన విభాగం డైరెక్టరు డా॥ మారియన్ వెస్టే పార్కల్ నాయకత్వం వహిస్తారు. ఈ సమీక్షా బృందం దేశములో పరిశోధన సంస్థల వ్యవస్థీకరణనూ, నిర్వహణనూ కట్టుదిట్టమైన పద్ధతులలో మెరుగు పరచడానికి సవివరమైన ప్రతిపాదనలు రూపొందించి వ్యవసాయ రంగంలో అవిచ్ఛిన్నమైన శీఘ్రపురోభివృద్ధి సాధించవలసివున్న అవసరము దృష్ట్యా వ్యవసాయ పరిశోధన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

భారత ప్రభుత్వం 1954 లోనూ అటు తర్వాత 1959 లోనూ నియమించిన భారత-అమెరికా ప్రతినిధులతో కూడిన సంయుక్త బృందాలు దేశంలో వ్యవసాయ విద్యా, పరిశోధనల నిమిత్తం అందుబాటులోఉన్న సౌకర్యాలను మెరుగుపరచే విషయమై పరిశీలన జరిపాయి-

ఈ బృందం ఇతర విషయాలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పరిశోధన సంస్థల మధ్య మరింత సమన్వయం సాధించడానికి వ్యవస్థా సంబంధమైన మార్పులను గురించి కూడా సూచనలు చేస్తుంది.

వ్యవసాయ పరిశోధన పద్ధతులు

ప్రస్తుతం అమలుజరుగుతున్న వ్యవసాయ పరిశోధన పద్ధతులద్వారా సాధించిన అభివృద్ధిని సమీక్షించడానికీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించే పద్ధతుల అవకాశాలను గురించి చర్చించడానికిగాను భారతీయ వ్యవసాయ పరిశోధన సమితి తాలూకు సాంకేతిక సంఘాలు న్యూఢిల్లీలో సమావేశమవుతున్నాయి ఈ సమావేశాలు మరో రెండు వారాలపాటు జరుగుతాయి.

మొట్టమొదట వ్యవసాయ రసాయన, భూవిజ్ఞాన శాస్త్రాల నిమిత్తం ఏర్పాటైన శాస్త్రీయ సంఘం సమావేశం అవుతుంది. మరికొంత కృషి జరిపే నిమిత్తం విస్తరింప చేయబడిన పద్ధతులలో ఇరిగేషన్ ప్రయోజనాల నిమిత్తం ఉప్పునీటిని శుద్ధిపరచడానికి, కేరళ రాష్ట్రంలో చవిటి భూములను వ్యవసాయం కిందకు తీసుకొనిరావడానికీ సంబంధించిన పద్ధతులుకూడా ఉన్నాయి.

భూసారం, భూములలో ఫాస్ఫేట్ లవణాలను పెంపొందించడం, వరి పొలాలకు అమ్మోనియం సల్ఫేట్ ఎరువుల వాడకంవంటి విషయాలకు సంబంధించి పరిశోధన జరిపే వివిధ పరిశోధన సంస్థలను గురించి ఈ సమావేశాలలో సవివరంగా చర్చించడం జరిగింది.

ఉప్పు భూములను, చవిటి భూములను వ్యవసాయం కిందకు తీసుకొనిరావడానికి క్రొత్త పద్ధతులు కనుగొనే నిమిత్తం మరో పథకానికి ప్రాధాన్యం కల్పించారు. భారతదేశంలో అనేక రాష్ట్రాలలో ముఖ్యంగా పంజాబు, ఉత్తరప్రదేశ్‌లలో ఇటువంటి భూములు విస్తారంగా ఉన్నాయి. ఈ పథకం ఫలప్రదంఅయితే ఈ రాష్ట్రాలలో వ్యవసాయాభివృద్ధికి మరింత అవకాశం కలుగుతుంది. ఈ పథకాన్ని భారతీయ వ్యవసాయ పరిశోధన సమితి 1956 లో ప్రారంభించింది. లూధియానాలో పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ కళాశాలలో ఈ పథకానికి సంబంధించిన అనేక ప్రయోగాలు జరుగుతున్నాయి. 1962-63 వ సంవత్సరంలో మద్రాసు రాష్ట్రంలో పరిపండించే భూములలో నిర్వహించిన జీవశాస్త్ర, భౌతిక-రసాయన శాస్త్ర పరిశీలనల ద్వారా సాధించిన అభివృద్ధిని ఈ సంఘం చర్చించింది.

నిలువచేసినప్పుడు వివిధ వాతావరణ పరిస్థితులలో రసాయన ఎరువులలో వచ్చే మార్పులను పరిశీలించడానికి సంబంధించిన మరో పథకం గురించి కూడా ఈ సంఘం చర్చలు జరిపింది. ఈ పథకం కింద ప్రయోగాలు నిర్వహించేందుకుగాను ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, సింధ్రీ. ఆర్వేయాలను ఎంచుకోవడం జరిగింది.

బంజరు భూములు

సేద్యపు నీటి సౌకర్యాలు, మురుగు నీటి పారుదల సౌకర్యాలు, నీరు నిలవ వుండకుండా తీసుకోదగు నివారణ చర్యలు - వీటిని గురించి పరిశీలన జరిపేందుకు ఒక కేంద్ర వ్యవస్థను నెల్కొల్పాలని ప్రణాళికా సంఘం నియమించిన సహజ వనరుల పరిశీలనా సంఘం సిఫార్సు చేసింది.

1962 వ సంవత్సరారంభంలో నెలకొల్పబడిన యీ సంఘం దేశములో బంజరు భూములను గురించీ, వాటిని సాగు లాయకీ చేసేందుకు తీసుకోదగు చర్యలను గురించీ ఒక నివేదికను సమర్పించింది.

వ్యవసాయ ప్రణాళికలను రూపొందించే దుకు వివిధరాష్ట్రాలలోభూముల రికార్డుల పరిశీలన జరపాలని యీ సంఘం అభిప్రాయ పడింది. ఈ నాటికి దాదాపు 860 లక్షల ఎకరాల భూములకు వ్యవసాయ గణాంక వివరాలు లభ్యం కాలేదని యీ సంఘం పేర్కొన్నది.

నదీ గర్భాల ప్రక్కన బంజరు భూములు పెచ్చుగా వున్నాయనీ, వాటిని సాగులాయకీచేసేందుకునమ్మగమైన పథకాలను రూపొందించాలనీ ఆ సంఘం సిఫార్సు చేసింది. రోడ్లువేయాలనీ, చెరువులలోంచి నీటిని తోడి, సేద్యానికి సప్లయి చేసేందుకు విద్యుత్ సౌకర్యం కల్పించాలనీ యీసంఘము సూచించింది.

బంజరు భూములను రైతులకుకేటాయించి యిచ్చేముందు రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని సాగు లాయకీ చేయించాలనీ, పశుగ్రాసం వంటచెరుకుఅవసరాల నిమిత్తం కొన్ని ప్రాంతాలలో బంజరు భూములను ప్రత్యేకించాలని యీ సంఘం సూచించింది.

కేంద్ర సాంఘిక సంక్షేమమండలిద్వారా సాధించిన అభివృద్ధి

త్వరలో సమీక్షాసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవం 6

కేంద్ర సాంఘిక సంక్షేమమండలి స్వయంగా ప్రారంభించిన కార్యక్రమాలు, మండలి ఆర్థిక సహాయముతో ప్రారంభమైన కార్యక్రమాలద్వారా సాధించిన అభివృద్ధిని సమీక్షించేందుకు త్వరలోనే ఒకసంఘం నియమింపబడుతుంది. ఇలా ఒకసంఘం నియమించాలని నిన్న ఇక్కడ పరిసమాప్తమైన కేంద్ర సాంఘిక సంక్షేమమండలి 41వ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. సాంఘిక సంక్షేమ రంగంలో నిపుణులైనవారిని ఈ సంఘములో సభ్యులుగా నియమిస్తారు. ఈ సంఘం కేంద్ర సాంఘిక సంక్షేమమండలి ప్రారంభించిన వివిధ కార్యక్రమాలు విస్తరణ, సవరణలను గురించి సలహాలుకూడా ఇస్తుంది.

రాష్ట్రాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలులను రాష్ట్రప్రభుత్వ సంక్షేమశాఖలలో విలీనంచేసినతర్వాత సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు అత్యంత అనుకూలముగాఉండే పరిపాలనా పద్ధతినిగురించి మండలి ఈ సమావేశంలో క్షుణ్ణంగా పరిశీలించింది.

రాష్ట్రస్థాయిలోసాంఘిక సంక్షేమ రంగంలో పనిచేస్తున్న వివిధ సంస్థల కృషి సమన్వయం జరగవలసి ఉండడం దృష్ట్యా ఒకవంక స్వచ్ఛంధ సేవకులు ఇకముందుకూడా ప్రముఖ పాత్ర వహించడానికీ మరొకవంక రాష్ట్రప్రభుత్వ సంస్థలు నిర్వహణ సక్రమంగా పటిష్టముగా ఉండేలా చూడడానికీ అనువుగా ఉండే ఒకపద్ధతిని రూపొందించాలని అందరూ ఆమోదించారు. అన్నిరాష్ట్రాలుఅనుసరించేందుకుగాను ఒక నమూనా పద్ధతిని రూపొందించే నిమిత్తం ఒక సంఘం నియమించబడుతుంది.

దేశంలో కొన్నిచోట్ల ప్రయోగాత్మకప్రాతిపదికపై పిల్లలను పెంపకం ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాలనీ, బాలల గ్రామాలు ఏర్పాటు చెయ్యాలనీ మండలి నిర్ణయించింది. ఈ పథకం కింద అనాథబాలలను కుటుంబ వాతావరణంలో, ప్రేమాభిమానాలతో పెంచి పెద్దవారిని చెయ్యడానికి ఉద్దేశించబడింది.

రాయల్ విమానదళ ప్రధానాధికారి మోరిస్

కలకత్తాకు నవంబరు 18న రాక

లండన్, నవంబరు 6

రాయల్ విమానదళ ప్రధానాధికారి ఎయిరు మార్షల్ సరు మోరిస్ భారతదేశమందు జరిగే సమష్టి వైమానిక విన్యాసాలలో పాల్గొనే తమ విమానదళ ఫైటరు విమానాల విన్యాసాన్ని చూచుటకు వెళ్ళనున్నారు. వీరు నవంబరు 10వ తేదీన ఇక్కడి నుండి సింగపూరు బయలుదేరి కలకత్తాకు నవంబరు 18వ చేరుకుంటారు. భారతదేశంలోని వివిధ విమానదళ స్థావరాలను రాడారు కేంద్రాలను వీరు దర్శిస్తారు. భారతదేశంనుండి తిరిగి సింగపూరుకు మోరిసు నవంబరు 16వ బయలు దేరుతారు. 22 వరకు లండన్ చేరుతారు.

ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవం

డిసెంబర్ లేక జనవరిలో జరుపబడును

హైదరాబాద్, నవం 6

ఈ సంవత్సరం మార్చి, సెప్టెంబరులలో పట్టభద్రులయినవారికి డిగ్రీ ప్రదానమునకు యూనివర్సిటీ రాబోవు స్నాతకోత్సవమును 1968 డిసెంబరు కాని లేక 1964 జనవరి నెలలో కాని జరుపబడును, (సరైన తేదీ తరువాత తెలుపబడును.)

ఈ సమాచారమును తెలుపుచూ ఉస్మానియా యూనివర్సిటీ స్టేట్సు వత్రికా ప్రకటన చేయుచున్నది. స్నాతకోత్సవంలో తమ డిగ్రీల తీసుకోదలచిన అభ్యర్థులు నిర్ణీతమైన రుసుము రు.5లతో నిర్ణీతఫారములో దరఖాస్తులను దిగువ వివరించిన తేదీలకు ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచికి అందచేయవలెను.

ఎ. 1963 మార్చి, ఏప్రిల్‌లో పరీక్షలు ప్యాసయిన అభ్యర్థులకు, 1. రుసుము చెల్లించుటకు ఆఖరు తేదీ రోజుకు రు. 1 లేట్ ఫీజుతో 1963 డిసెంబరు 2 తేదీ సోమవారం.

బి. 1963 సెప్టెంబరు అక్టోబరులో పరీక్షలు ప్యాసయ్యే అభ్యర్థులకు 1. రుసుము చెల్లించుటకు లేట్ ఫీజు లేకుండా ఆఖరుతేదీ: 1963 డిసెంబరు 17 తేదీ సోమవారం. 2. రుసుము చెల్లించుటకు లేట్ ఫీజు రోజుకు రు.1 తో ఆఖరు తేదీ: 1963 డిసెంబరు 28 తేది సోమవారం.

దరఖాస్తుఫారములు ఉస్మానియా యూనివర్సిటీ ప్రచురణశాఖ మరియు యూనివర్సిటీ ప్రెస్ మేనేజరు నుండి పొందవచ్చును. దరఖాస్తు ప్రతికి 50 నయాపైసలు నగదు లేక మణియార్డరు ద్వారా చెల్లించి స్టాంపులుగల స్వంత అడ్రసు కవరు కూడా పంపించవలెను. 1963కు పూర్వం పరీక్షకులు ప్యాసయి డిగ్రీలుపొందియుండని అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించబడవు అట్టివారు పైవారినుండి నిర్ణీతఫారము పొంది రు.25 రుసుముతో పరీక్షా డిగ్రీలు పొందవచ్చును.

ఆర్మూర్ బేసిక్ ట్రైనింగ్ స్కూలు

నవంబరు మాసపు మంత్రిమండలి ఎన్నికలు

ఆర్మూర్, నవం 6

ఆర్మూరు బేసిక్ ట్రైనింగ్ హాస్టల్ నవంబరు మాసపు మంత్రిమండలి ఎన్నికలు శ్రీయుత సమద్ అహ్మద్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యమున డిప్యూటీ వార్డెన్ మరియు బేసిక్ స్కూలు స్టాఫ్ మెంబర్ల సమక్షమున నవంబరు 2వ తేదీనాడు ఈ దిగువ అభ్యర్థులము ఈదిగువ విధంగా ఎన్నికయినాము:

మంత్రిమండలి సభ్యులు:- స్పీకరు పి. సూర్యనారాయణ, ప్రధానమంత్రి కె. నారాయణరెడ్డి, హాస్టల్ లీడరు పి. లక్ష్మిరాజం, ఆంతరంగిక మంత్రి టి. యన్. స్వామి, ఆహార మంత్రి యం. బాలయ్య, స్టోర్ మంత్రి ఇమామొద్దీన్, విద్యామంత్రి యం. అబ్దుల్ సత్తార్, సాంస్కృతికమంత్రి టి. నర్సయ్య, ఆరోగ్య మంత్రి బి. దత్తయ్య, పరిశుభ్రతమంత్రి లక్ష్మి కాంతాచారి.

బాలల దినోత్సవం

ప్రత్యేక తపాలా బిళ్ళ జారీ

న్యూఢిల్లీ, నవం 6

బాలల దినోత్సవ సందర్భముగా యీ నెల 14వ తేదీన తంతి, తపాలా శాఖ ఒక ప్రత్యేక బిళ్ళను జారీ చేస్తుంది.

15 నయాపైసల విలువైన యీ ప్రత్యేక తపాలా బిళ్ళ నమూనాను నాసికులోని భారత సెక్యూరిటీ ముద్రణాలయంవారు రూపొందించారు. 25 లక్షల ప్రత్యేక తపాలాబిళ్ళలను అమ్మకానికి విడుదల చేయాలని తంతి, తపాలా శాఖ తలపెట్టింది.

హైదరాబాదు, కర్నూలులతోసహా దేశంలోని 38 కేంద్రాలలో తపాలా కార్యాలయాలు యీ బిళ్ళలను విక్రయిస్తాయి.

ఈ సందర్భంగా 5 నయాపైసల విలువైన తొలిరోజు కవరూ, 7నయాపైసల విలువైన ఫోల్డర్లూ కూడా యీ తపాలా కార్యాలయాలలో విక్రయించబడతాయి.

ఆంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ

శ్రీ భీంరావు విరాళం

అల్వాల, నవం 6

దేవుని అల్వాల సమీపము దొడ్డి (సుభాషునగరు) గ్రామములో శిథిలావస్థలోవున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయ పునరుద్ధరణకు శ్రీ బి. భీంరావు పటేలు (మిలిటరీ కంట్రాక్టరు- అల్వాల) రే ఐదు వేల రూపాయల వ్యయముతో దేవాలయం నిర్మితమైనది.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన

హైదరాబాదు, నవం 6

ఐ. ఎల్. టి. డి. కంపెనీకి చెందిన 200 శాశ్వత క్లర్కులకు రిట్రెంచ్‌మెంటు నోటీసులు జారీ చేయడం వల్ల ఈ సంస్థలో తీవ్ర ఆందోళన కలుగుతున్నది.

నవం 30 నుండి ఈ రిట్రెంచ్‌మెంట్లు అమలులోనికి రాగలవని తెలుస్తున్నది.

ఐ. ఎల్. టి. డి. కంపెనీ చర్యవల్ల కార్మిక వర్గంలో కలవరం బయలుదేరిందని ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు ఒక ప్రకటనలో తెల్పారు.

అత్యధిక లాభాపేక్ష దృష్ట్యా భారీ ఎత్తున ఈ రిట్రెంచ్‌మెంట్లకుపూనుకోవడం వల్ల ప్రజలకు ఆశ్చర్యము కలుగుతున్నది. ఈ రిట్రెంచ్‌మెంట్లను ఉపసంహరించడానికి ఈ కంపెనీపై తీవ్రంగా వత్తిడి తీసుకరావలసినదిగా ముఖ్యమంత్రినీ, కార్మిక మంత్రినీ కోరడము జరిగింది.

పాదరక్షల పరిశ్రమ

ఉపయోగపడే కొత్త దారం

లండన్, నవం 6

సులభంగా బూట్లు కుట్టడానికి ఉపయోగపడే కొత్త రకం దారమును మాంచెస్టర్‌లో ఒక సంస్థ తయారు చేసినది. నూలు పోగులూ రసాయనములతో తయారైన ఈ దారం కుట్టు యంత్రం సూదిలో నుంచి లోలుకోకి పోయేప్పుడు మామూలుకంటే తక్కువ వేడి పుడుతుంది. వేడిని తగ్గించుతుంది. దారంలోనిరసాయనము గట్టితోలుతో కుట్టు యంత్రముతో త్వరితత్వరగా బూట్లను తయారు చేయడానికి ఈ దారం బాగా ఉపయోగ పడుతుందని పరీక్షలలో తేలినది.

ఏ రకము చర్మముతో నైనా బూట్లనూ, చెప్పులనూ తయారు చేయడానికి కృత్రిమచర్మములతో పాదరక్షలనూ తయారు చేయడానికి ఈ రసాయనం పూసిన దారమును తయారు చేసినారు. అయితే ఇదే రసాయనమును నైలాన్ దారములకు పూసి ఇతర పనులకు వేగంగా పనిచేసే సూదివల్ల వేడి పుట్టే సరంజామా తయారీ పనులకు కూడా ఉపయోగించవచ్చు. ఈ దారమును తయారు చేసిన సంస్థ అడ్రస్ ఇంగ్లీష్ సూయింగ్ కాటన్ కంపెనీ ఆర్కరైట్ హౌస్ మాంచెస్టర్ 3.

బావిలో బాలుని శవం

హైదరాబాద్, నవంబర్ 6

వార్తాపత్రికల్లో ప్రకటించిన తప్పిపోయిన సంవత్సర ఆరుమాసముల పిల్లవాని శవం ఇంటిఅవరణ లోని బావిలో కనుగొనబడింది.

న్యూ బోయిగూడ లోని కలవ వ్యాపారి కుమారుడు గతశనివారం యింటినుండి తప్పిపోయినాడని తెలుసుకొని తలిదండ్రులు పోలీసుకు పిర్యాదు చేసి తరువాత వార్తాపత్రికల్లో పిల్లవానిని తీసుకొని వచ్చినవారికి బహుమతి యివ్వబడునని ప్రకటించి యుండిరి.

బాలుని శవం కనుగొనబడిన ప్రదేశమునకు పోలీసువెళ్ళి పంచనామాచేసి పిల్లవాని మరణానికి కారణములు తెలుసుకొనుటకై శవపరీక్షకు పంపించనైనది. తదుపరి దర్యాప్తులు జరుగుచున్నవి.

పంచాయత్ ఎన్నికల్లో కాంగ్రెసు విజయం

శిక్షణశిబిరాల ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 6

త్వరలో ప్రతిచోట పంచాయతీ ఎన్నికలు జరుగనున్న సందర్భమున కాంగ్రెసుకు విజయం చేకూర్చుటకుగాను జిల్లా యువజన కాంగ్రెసుకమిటీలన్నియు ప్రదేశ్ యువజన కాంగ్రెసు సంస్థలలో పాల్గొనవలసినదిగా కోరుచున్నది.

ఈ సందర్భంలో 1964 మార్చిలోపు యువజన కాంగ్రెసు సభలు మరియు శిక్షణ శిబిరముల ఏర్పాటు చేయవలసిందిగా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి చే సర్క్యులర్ జారీచేయబడినది. అవసరమైన సలహాల నిచ్చుటకు యీ కార్యక్రమాలలో ఎపిసిసి కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు లేక ఎపిసిసి ఆర్గనైజర్, పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ ఎస్. సిద్ధారెడ్డి మరియు యువజన కాంగ్రెసు నాయకులు పాల్గొనవలసిందిగా కోరుచున్నారు.

యునైటెడ్ నేషన్సు సిబ్బంది పింఛను వ్యవహారాల సంఘం

న్యూఢిల్లీ, నవంబర్ 6

యునైటెడ్ నేషన్సులో భారత శాశ్వత సంఘం ప్రథమ కార్యదర్శి శ్రీ ఎస్. కె. సింగ్ యునైటెడ్ నేషన్సు సిబ్బంది పింఛను వ్యవహారాల సంఘం సభ్యులుగా 75 ఓట్లతో ఎనికయ్యారు. యునైటెడ్ నేషన్సు శాలాకుఅయిదవ సంఘం ఈ ఎన్నిక నిర్వహించింది.

జెట్ విమానాలు ఆకాశంలోనే వుండి పెట్రోలు పోసుకొనే పద్ధతి

న్యూఢిల్లీ, నవం 6

సమష్టి వైమానిక విన్యాసాలలో పాల్గొనడానికి ఎఫ్ 100 సూపర్ సబ్రే విమానాలు 18 నేడువచ్చాయి. వైమానిక విన్యాసాలు పశ్చిమ విభాగంలో ఈ నెల 14 న ప్రారంభమవుతాయి. ఈ విమానాల పైలెట్‌లకు భారత విమాన దళ ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ ఇంజనీర్ స్వాగతం చెప్పారు.

నేడు ఢిల్లీచేరుకున్న 18 అమెరికన్ జెట్ విమానాలు సంయుక్త విన్యాసాలలో పాల్గొనేముందు ఆకాశంలో 29,000 అడుగుల యెత్తున యెగురుతూనే పెట్రోలు నింపుకొనుట ప్రదర్శిస్తాయి. 356వ టాక్టికల్ ఫైటర్ విమానదళం తాలూకు ఈ విమానాలు అమెరికానుంచి ఇండియా చేరేలోగా ఇట్లా ఆరుసార్లు ఆకాశంలోనే వుండి పెట్రోలు నింపుకొంటవి. సౌదీ అరేబియాలో ధారాన్ విమానాశ్రయం దాటగానే చివరిసారి ఇట్లా పెట్రోలు నింపుకుంటవి.

రెండవ ప్రపంచ యుద్ధసమయంలో బ్రిటిష్ పాలనలో గొప్ప ఫైటర్ విమాన పైలెట్‌గా పేరుగాంచిన కర్నల్ జోసెఫ్ జె. కూపెల్ ఈ 18 శబ్దాధిక వేగ విమానాలకు నాయకత్వం వహిస్తారు. ఈయన మిర్టిల్ విమాన దళ స్థావరంలోఉండే 345వ దళానికి కర్నల్ కూపెల్ అధిపతి. ఈయన దళంలో 4 జెట్ ఫైటర్ స్కాడ్రన్ లున్నవి. వీటిలో ఒకటి ఇండియాలో "శిక్ష" విన్యాస కార్యక్రమాలలో అమెరికా తరపున పాల్గొంటున్నది. ఈ దళం "ప్రముఖ టాక్టికల్ ఫైటర్ దళం" అని ఇటీవలే పేరు తెచ్చుకొన్నది.

కాలిఫోర్నియాలోని నార్తు అమెరికన్ ఏవియేషన్ కంపెనీ అనే విమాన నిర్మాణ సంస్థ ఈ ఎఫ్-100 విమానాలను నిర్మించింది. కొరియాయుద్ధంలో పాల్గొన్న ఎఫ్-86 విమానాలను నిర్మించింది కూడా ఈ సంస్థే. ఈవిమానాలు రుజుమార్గయానంలో శబ్దాన్ని మించిన వేగంతో పోగలవు.

ఈ విమానం 50,000 అడుగుల ఎత్తుదాకా వెళ్ళగలదు. గంటకు 800 మైళ్ళవరకు వేగాన్ని అందుకోగలదు. అందువల్ల ఇది యుద్ధంలో పలువిధాల ఉపయోగపడుతుంది. దీనిలో 420 ఎం. ఎం. ఫిరంగులను, రాకెట్లను, ఆకాశంనుంచి భూమిమీదకు ప్రయోగించే "సైడ్ విండర్" ఆకాశంలో నుంచి ఆకాశంలోకి ప్రయోగించే క్షిపణులను తీసుకు వెళ్ళవచ్చును. ఎఫ్-100 విమానం బాంబులను మోసుకువెళ్ళగలదు. పదాతిదళాలకు రక్షణ ఇవ్వటంలో ఇది మంచి ఉపయోగం. శత్రు సరఫరా వార్తా మార్గాలను విచ్ఛిన్నం చేయటంలో దిట్ట. ఆకాశంలోవుండి శత్రు సమాచారాన్ని గమనించటానికి ఆకాశంలో శత్రు విమానాలను ఎదుర్కొనటానికి కూడా ఇది ఉపయోగం. నవంబరు 9 నుంచి ఇండియాలోజరిగే "శిక్ష" విన్యాసాలలో ఈ విమానాలతో యీ పనులన్నీ చేయిస్తారు.

ఈ ఎఫ్-100 విమానం ఒక్కసారి పెట్రోలు వేసుకొంటే 1800 మైళ్లు పయనించగలదు. అయితే రాత్రిగాని పగలుగాని ఆకాశంలో ఎగురుతూనే పెట్రోలు నింపుకొనగలదు గనుక ఇది పోగల దూరానికి నిజానికి పరిమితి ఉండదు.

భూసంపదవనరుల అభివృద్ధి

భిన్న సమస్యలపై పరిశోధనకు కమిటీ ఏర్పాటుకు సిఫారసు

న్యూఢిల్లీ, నవంబర్ 6

నీటి పారుదల, మురుగుకాల్వలు, నీరు నిలచిపోయే సమస్యలపై అధిక పరిశోధనలచేయుటకు ఒక కేంద్రసంస్థను ఏర్పరచాలని ప్లానింగ్ కమిషన్ యొక్క సహజవనరుల కమిటి సిఫారసు చేసింది.

భారతదేశంలోనివడావాఖాములు వానిని సేద్యంలోకి నెవడానికి తీసుకొనవలసిన చర్యలపై ఈకమిటి అందచేసిన నివేదికలో భూసంపదను గూర్చి మనకుగల విజ్ఞానంలో ఎన్నోదొసగులు ఉన్నాయని భూమిని అభివృద్ధి పరచడం గూర్చి పరిశోధనల జరిపించాలని సూచించినది.

ఐదు ట్రైలర్ బస్సులు కొనసాగే సూచన

హైదరాబాదు, నవం 6

ప్రయోగాత్మక ప్రాతిపదికపై రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ ప్రవేశపెట్టిన ఐదు ట్రైలరులుగల బస్సులు విజయవంతంగా నడుస్తున్నవనీ, వాటిని అలా కొనసాగించనున్నటు భావించ బడుతున్నది.

రాష్ట్రంలో చేనేతపరిశ్రమ క్లిష్టపరిస్థితులపై కేంద్రం వద్దకు రాయబారం

హైదరాబాదు, నవం 6

ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమాభివృద్ధికై అఖిలభారత చేనేతబోర్డు మూడవ ప్రణాళికకింద కేటాయిస్తున్న నిధులను పూర్తిగావినియోగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును ఆదేశించాలని భారత ప్రభుత్వమునుకోరుచూ మొన్న యిచ్చట సమావేశమైన ఆంధ్ర చేనేత కాంగ్రెస్ కార్యవర్గము తీర్మానించినది.

చేనేతపరిశ్రమాభివృద్ధికై ఇండియా ప్రభుత్వము కేటాయిస్తున్న నిధులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వినియోగించజాలని పరిస్థితులలో అమొత్తాలను ప్రణాళికలకు సంబంధము లేకుండా అదనపు సహాయంగా స్వీకరించి, చేనేత పరిశ్రమాభివృద్ధి పథకాలను అమలుపరచుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పూనుకునేలా చూడవలసిందని కూడా కేంద్ర ప్రభుత్వమును చేనేత కాంగ్రెస్ కార్యవర్గం కోరింది.

మూడవ ప్రణాళిక కింద చేనేతకు 540 లక్షల రూపాయలను ప్రస్తేకిస్తూ మరో 40 లక్షల రూపాయలు సర్దుబాటు చేయటానికి కూడా కేంద్రము అంగీకరించింది. సాలుకు 116 లక్షలు ఖర్చు చేయవలసివుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మొదటి రెండు సంవత్సరాలలోను 124.54 లక్షలను వినియోగించి, యీ సంవత్సరములో వినియోగానికి 65 లక్షలను కేటాయించారు. సాలుకు 116 లక్షలు వినియోగించటానికిబదులు 63.18లక్షలు మాత్రమే వినియోగిస్తున్న ఫలితంగా చేనేత పరిశ్రమాభివృద్ధి పథకాలు చాలాభాగం నిలుపుదల చేయబడినవి.

ఈ పరిస్థితులను కేంద్ర ప్రభుత్వమునకు నివేదించుటకు గాను చేనేత కాంగ్రెసు అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి శ్రీయుతులు శాళ్ళ కోటేశ్వరయ్య, ప్రగడ కోటయ్య శ్రీయుతులు రాపర్తి జగన్నాథరావు ఇనుమర్తి వీరభద్రరావు, కాశిన బసవరాజు దామర్ల రమాకాంతరావులతో కూడిన ఒకరాయబారవర్గానియమించబడింది.

ఈ నెలాఖరులో యీ రాయబార వర్గం ఢిల్లీకి వెళ్ళగలదు. "ప్రజాస్వామ్య సోషలిజంపై కాంగ్రెస్ వర్కింగుకమిటీ విడుదలచేసినపత్రాన్ని గురించి కార్యవర్గంపస్తావిస్తూ దాదాపు నాలుగు కోట్ల ప్రజలకు జీవనాధారమైన చేనేత, తదితర కుటీర పరిశ్రమల స్థానాన్నిగురించి స్పష్టంగా నిర్వచించడంలో వర్కింగుకమిటివిఫలమయిందని అందువల్ల మిల్లుల ధాటి నుంచి తట్టుకొనడానికి వీలుగా చేనేత పరిశ్రమకు తగు రక్షణ కల్పించే సమస్యను గురించి కాంగ్రెసు పార్టీ పరిశీలన జరపాలని విజ్ఞప్తి చేసింది.

చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి శ్రీ శాళ్లకోటి వీరయ్య అధ్యక్షత వహించారు.

(మొదటిపేజి తరువాయి)

అధ్యక్షత వహించిన శ్రీ ఎ. శ్రీరాములు సెక్రెటేరియట్ ఇంపీరియల్ ఇజానికివిభాగం అనియు, పేకమిటి సిఫారసులలో డైరెక్టరేటు ఉద్యోగులలో కొంతశాంతము సెక్రెటేరియటులో నియమించాలని చేసిన సూచన అమలుజరుగకపోవుట శోచనీయమనియు ప్రభుత్వ సమర్థతతో పనిచేయాలంటే ఎన్.జి.ఓలలో ప్రభుత్వ అసమానత్వం కలిగించకూడదనియూ ప్రభుత్వాధికారులు ప్రజాస్వామ్య పద్ధతుల కనుగుణ్యముగా మారాలని అర్థించారు. నాల్గవ తరగతి ఉద్యోగులచే వెట్టిచాకిరి పద్ధతిని శ్రీ శ్రీరాములు గర్హిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన కార్యదర్శి యీ విషయంపట్ల ప్రత్యేక శ్రద్ధవహించి యున్నారనియు, ఉద్యోగులలోనే తగు మార్పుతెచ్చుటకు ఎన్.జి.ఓ. సంఘము కృషి చేయగలదని హామీయిచ్చారు. దేశరక్షణపట్ల, పనిని నిర్వహణ పట్ల ఎన్. జి. ఓ. లున్నత స్థాయిని ప్రదర్శింపగలరని ఆశించారు. ప్రధానకార్యదర్శి శ్రీ సత్యనారాయణ కృతజ్ఞతావందనములర్పించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమము ముగిసినది.

విజయవాడలో

కృష్ణాజిల్లా ఎన్. జి. ఓల సంఘం నాల్గవతరగతి ఉద్యోగుల యూనియన్ సంయుక్తాధ్వర్యాన విజయవాడలో ఈనేల బహిరంగసభజరిగి జాతి సమైక్యత ప్రతిజ్ఞ స్వీకరించబడి ది. కరవు భృతిని 10 రూపాయలు పెంచాలనీ ఉద్యోగుల్లో జీతవ్యత్యాసాలు తొలగించాలనీ కలెక్టరుగారిద్వారా ప్రభుత్వానికి తీర్మానం చేయబడినది.

మెసర్స్ కల్లూరి సూర్యనారాయణ ఉస్మాన్ ఖాన్ అండ్ కంపెనీ

నెం. 41412 (42282)

హైదరాబాద్, నవంబరు 6

(క్వింటల్ రేటు)

(క్వింటల్ అంటే 100 కిలోలు)	
పాలాకులుబియ్యం	62-00 [illegible]
సుజ్జులు	65-00 [illegible]
19 నెంబర్లు	58-00 61-00
దొడ్డుబియ్యం	56-00 [illegible]
బసంగి	54-00 [illegible]
నానకరాములు	59-00 61-00
బంగారు తీగెలు	75-00 76-00
గొట్టెబియ్యం	50-00 52-00
24 నెంబర్లు	73-00 76-00
ఎస్.కె.కె. బియ్యం	71-00 78-00
కొత్త సాంబర్లు	68-00 80-00
పాతసాంబర్లు	69-00 81-00
కుసుమబియ్యం	64-00 65-00
పచ్చజొన్నలు	80-00 82-00
చట్టిజొన్నలు	80-00 87-00
తెల్లజొన్నలు	40-00 46-00
పసుపు	155-00 175-00
కందులుపెద్దవి	65